మనం
చిత్తూరు-నెల్లూరు-కడప
సోమవారం |1| జనవరి| 2018 | పేజీలు : 16

2017ను కాలగర్భంలో కలిపేస్తూ కొత్త సంవత్సరం 2018కి స్వాగతం పలుకుతూ కేరింతలతో స్వీట్లు పంచుకుంటూ.. అరమోడ్పు కన్నులతో గ్లాసులు కలుపుకుంటూ, పరస్పరం హ్యాపీ న్యూ ఇయర్ చెప్పుకుంటూ యువతీ యువకులు, ఆపై వయసువారు అర్ధరాత్రి పన్నెండు గంటలు కాగానే ఉల్లాసంలో, ఉత్సాహంలో తేలియాడారు. ఇళ్లల్లో, పబ్బుల్లో, క్లబ్బుల్లో, రోడ్లపైన, వీధుల్లోనూ నూతనోత్తేజంతో అంబరాన్ని తాకేలా ఉద్వేగభరితంగా చిందులేశారు. పాటలతో, డ్యాన్సులతో, మైమరచిపోయారు. పల్లెల్లో, పట్నాల్లో, నగరాల్లో, పాతకు పాతరగా, కొత్తకు జాతరగా సాక్షాత్కరించిన సన్నివేశమిది. మరోవంక.. ఇవేవీ పట్టనట్టు రోజువారీగా ఉండే రేపటి గురించిన చింతతో బడుగు జీవుల ఆవాసాలు పొద్దుగూకిన కొద్దిసేపటికే చలిపులి బారిన పడకుండా ముడుచుకుపోయి నిశ్శబ్దంగా నిద్రలోకి జారుకున్నాయి. రెండు విభిన్న దృశ్యాలను అర్ధరాత్రి ఆవిష్కరించే కొత్త సంవత్సరం 2018 ఈ సారైనా అందరినీ సంతోషపరిచి, ఆనందాన్ని పంచాలని ఆశిద్దాం..!

అంబరమంటిన 'నూతన' సంబరం



తిరుపతి యాత్ర - వైకుంఠ యాత్ర



2 లో

ప్రతిఒక్క నిరుపేదకు ఇల్లు కట్టిస్తాం

- దుగరాజపట్నం కెనాల్ అభివద్ధికి రూ.2.5 కోట్లు
- జిల్లాను పర్యాటకంగా అభివృద్ధి చేస్తాం..
- మంత్రి పొంగూరు నారాయణ



2 లో

నూతన సంవత్సరమని మద్యానికి బానిసలు కావద్దు

బ్రహ్మంగారిమఠం, డిసెంబర్ 31 (మనం న్యూస్):మండల పరిధిలో నూతన సంవత్సర వేడుకలను ఎవరూ చేసుకోరాదని ఇది ఆంగ్లేయులకు సంబంధించినదని ఇటీవల కాలంలో ప్రధాని మంత్రి ప్రకటించారని, కావున బి.మఠం పోలీసులు మైకులో హెచ్చరికలు జారీ చేశారు. యువకులు నూతన సంవత్సర వేడుకలంటూ మద్యం తాగి కేరింతలు పెట్టినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు.

అమ్మలగన్న అమ్మ శ్రీ కొత్తపురమ్మ తల్లి

రాయచోటి,డిసెంబర్31,మనం న్యూస్:సంబేపల్లె మండలం లోని దుద్యాల గ్రామంలో వెలిసిన శ్రీ కొత్తపురమ్మ తల్లి అమ్మలగన్న అమ్మ గా భక్తుల విశ్వాసం.ఆదివారం కావడంతో మండలం నుండే కాకుం డా చుట్టుపక్కల మండలాల నుండి పెద్ద ఎత్తున భక్తులు హాజరై అ మ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవా రు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా మొక్కులు తీరిన భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించారు. అనం తరం బంధుమిత్రులతో కలిసి విందును ఆరగించారు.వచ్చిన భక్తాదు లకు ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు.భక్తులకు ఎటు వంటి ఇబ్బందులు లేకుండా ఆలయ నిర్వాహకులు తగు ఏర్పాట్లను గావించారు.

శ్రీ నాగారపమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

సుండుపల్లె, డిసెంబర్ 31, మనం న్యూస్:మండలంలోని పెద్దినేనికాల్వ గ్రామంలో వెలిసియున్న శ్రీ నాగారపమ్మ తల్లి అమ్మ వారికి ఆదివారం ప్రత్యేక పూజలను భక్తులు నిర్వహించారు. ఆదివారం కావడంతో మండలం నుండే కాకుండా చుట్టుపక్కల మండలాల నుండి పెద్ద ఎత్తున భక్తులు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా మొక్కులు తీరిన భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించారు. అనంతరం బంధుమిత్రులతో కలిసి విందును ఆరగించారు. వచ్చిన భక్తాదులకు ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయ నిర్వాహకులు తగు ఏర్పాట్లను గావించారు.

రేపటి నుండి జన్మభూమిమా ఊరు

రాయచోటి, డిసెంబర్ 31, మనం న్యూస్:ఈ నెల 2వ తేదీ నుండి జన్మభూమిమా ఊరు కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీ డీవో సోమశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. 2న శిబ్యాల, 3, డి.అబ్బ వరం, 3న పెమ్మాడపల్లె, 4న చెన్నముక్కపల్లె, 5న గొర్లముదివీడు, 6న కాటిమాయకుంట, 7న వరిగపాపరెడ్డిగారిపల్లె, 8న యండపల్లె, 9న మాధవరం గ్రామాలలో జన్మభూమిమా ఊరు కార్యక్రమం నిర్వహిం చడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాలకు ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, గ్రామ పంచాయతీ ప్రత్యేకా ధికారులు, మండలంలోని అన్ని విభాగాల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, అందరు గ్రామ స్థాయి అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన సూచిం చారు. ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, వీఆర్ఓలు ఆయా గ్రామాల ప్రజలను చైతన్యపరచాల్సిన బాధ్యత ఉందని తెలిపారు.

కడప జిల్లా ప్రజలకు ప్రజా ప్రతినిధుల శుభాకాంక్షలు

కడప, డిసెంబర్ 31 మనం బ్యూరో న్యూస్ : కడప జిల్లా ప్రజ లందరికీ 2018 సంవత్సరం మరిన్ని శుభాలను కలిగించాలని జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, మంత్రి ఆదినారాయణ రెడ్డిలు ఒక ప్రకటనలో ఆకాంక్షించారు. ప్రజలందరూ సుఖసంతోషాల తో జీవించాలని, శాంతి సౌభాగ్యాలు వెల్లి విరియాలని వారు ఆకాం క్షించారు. కడప జిల్లా ప్రజలందరికీ 2018వ సంవత్సరం మరిన్ని శుభాలను కలిగించాలని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి, ప్రభుత్వ విప్ మేడా మల్లికార్జున రెడ్డి, పౌర సరఫరాల శాఖా ఛైర్మెన్ యం.లింగారెడ్డి, తెలుగు దేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆర్.శ్రీనివాసులు రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు నజీర్ అహ్మద్, వైఎస్ఆర్ సీపీ కడప పార్లమెంటరీ నియోకవర్గ అధ్యక్షుడు కె.సురేష్‌బా బు, రాజంపేట నియోజకవర్గ అధ్యక్షుడు ఆకేపాటి అమర్‌నాథ రెడ్డి, బిజేపీ అధ్యక్షుడు శ్రీనాథ రెడ్డిలు ఆకాంక్షించారు. అలాగే జిల్లాలోని కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ రెడ్డి, ద్వేలు ఎమ్మెల్యే జయరాములు, రాయచోటి ఎమ్మెల్యే జి.శ్రీకాంత్ రెడ్డి, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే ఆర్.ప్రసాద్ రెడ్డి, మైదుకూరు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, కడప ఎమ్మెల్యే యస్‌బి అంజద్ బాషా, రైల్వే కోడూరు ఎమ్మెల్యే శ్రీనివాసులు, ఎమ్మెల్సీ బిటెక్ రవి తదితరులు జిల్లా ప్రజానీకానికి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.

తిరుపతి యాత్ర - వైకుంఠ యాత్ర

తిరుపతి టౌన్, డిసెంబర్ 31, మనం న్యూస్: గతంలో కాశీ యాత్ర వైకుంఠ యాత్ర అన్న పేరొచ్చేది. అప్పట్లో రవాణా సౌకర్యం లేదు. అడవుల గుండానే భక్తులు కాలినడకన వెళ్ళవలసివచ్చేది. కాశీకి వెళ్ళినవాడు క్షేమంగా తిరిగి వచ్చా డంటే మళ్ళీ పునర్జన్మ ఎత్తడమే. ప్రస్తుతం ఆ కోవకు తిరుమల, తిరుపతి వస్తున్న ది. భక్తులు కార్లల్లో తిరుపతికి బయలుదేరి మార్గమధ్యంలోని చనిపోయిన వారు వున్నారు. అదేవిధంగా తిరుమల శ్రీవారిని దర్శనం చేసుకొని మార్గం మధ్యంలో చనిపోయిన వారు వున్నారు. గుండెపోటుతో చనిపోయినవారున్నారు. అదేవిధంగా తిరుమలకు శ్రీవారి దర్శనార్థం భక్తులు వస్తే సామాన్యులకు, అతి సామాన్యులకు నరకం అనుభవించాల్సి వస్తుందని భక్తులు కొందరు తెలియచేస్తున్నారు. ముఖ్యంగా వసతి సౌకర్యం ఎన్ని కాటేజీలు కట్టినా, ఎన్ని సత్రాలు కట్టినా, ఎన్ని గెస్ట్ హౌస్‌లు కట్టినా అక్కడ వసతికి నిత్యం దరిద్రమే. హౌస్‌ఫుల్ అనే బోర్డు రాసి వుంటుంది. బినామీ పేర్లతో రిజర్వ్ చేయబడుతాయి. ఇంక హోటల్స్ చూడబోతే భక్తులకు రూపాయి వస్తువు పదిరూపాయిలు అమ్ముతారు. అదేవిధంగా ఫ్యాన్సీ వస్తువులు, దుస్తులు వంటివి భక్తులకు అధిక ధరలకు అమ్ముతారు. పట్టించుకునే నాథుడుండడు. దేవస్థానంసిబ్బందికి భక్తులన్న చులకన భావం, హేహ్యభావం. ఎవరన్నా జుట్టు తీయించుకుని పంగనామాలు పెట్టుకొని కనిపిస్తే అందినంత వరకు బురదపూస్తారు. మొన్న వైకుంఠ ఏకాదశి, ద్వాదశి రోజుల్లో భక్తులు 300 రూపా యల క్యూలైన్లో ప్రత్యక్ష నరకం చూసినట్లు విజయవాడకు చెందిన యాత్రికులు కొందరు తెలియచేస్తున్నారు.

శనివారం సాయంత్రం నాలుగు గంటలకు శ్రీవారి సన్నిధిలోని 300 రూపా యలు క్యూలైన్లో ఇటు భక్తుల్ని, అటు మీడియా ప్రతినిధులను, ఇటు విజిలెన్స్ స్టాఫ్‌ని, అటు టిటిడి సిబ్బందిని కలిపి వదిలారు. నాలుగింటికిప్రారంభమైన ఈ క్యూ బ్రిడ్జి మీదుగా శ్రీవారి ముఖ ద్వారానికి చేరుకునే సరికి రాత్రి 7గంటలు అయ్యింది. ఇందులో మహిళలు, పసిపిల్లలు, వృద్ధులు, అనేకమంది వున్నారు. ఒకరినొకరు తోసుకోవడం ఆ సన్నటి సందులో గాలి లేదు, ఫ్యాన్లు తిరగలేదు, ఈ కాఫీలు, టీలు, పాలన్నవి ఎక్కడా పంపిణీ చేయలేదు, అరచేతిలో ప్రాణాలు పెట్టు కొని బతుకు జీవుడా అని కొంత మంది భక్తులు అల్లాడిపోయారు. అందులో కొంత మంది ముఖద్వారంవద్దకు వచ్చి దేవున్ని చూడకుండా ఒక నమస్కారం పెట్టి వెళ్ళి పోయారని తెలిసింది. టిటిడీ ప్రస్తుతం కార్పొరేట్‌దేవాలయాల్లో ఒకటి. ప్రపంచ వ్యాప్తంగా ఆదాయం వున్న దేవాలయాల్లో ఇది రెండవది. మొదటి రోమ్ చర్చ్. ఇక్కడ సామాన్యులు, అతి సామాన్యులు, ముఖ్యులు, అతి ముఖ్యులు అని నాలుగు రకాలుగా విభజించి పాలిస్తున్నారు. ముఖ్యులు, అతిముఖ్యులకు సర్వ సుఖాలు, సకల సౌకర్యాలు అన్ని వుంటాయి. ఫైవ్‌స్టార్ హోటల్‌లో వుండే సౌకర్యాలన్నీ ఇక్కడ దొరుకుతాయని టిటిడీ సిబ్బంది కొంతమంది తెలియచేస్తున్నారు. దేవస్థానం తర పున సుమారు 6,7 ట్రస్టులు పనిచేస్తున్నాయి.

వాటిలో ఒకటి అన్నదానం ట్రస్ట్, రెండవది గోశాల ట్రస్టు, మూడవది ప్రాణ దానం ట్రస్టు వంటివి ఆరున్నాయి. అన్నదానం ట్రస్టులో భక్తులకు కడుపునిండా అన్నంపెట్టరని యాత్రికులు కొందరు తెలియచేస్తున్నారు. నిమిత్త మాత్రంగా సాంబారు, రసం, పచ్చడి, మజ్జిగ పోసి పంపుతారు. కడుపునిండా అన్నంపెట్టరు. ఎవ్వరన్నా తెలియక భక్తులు సాంబారు అడిగినా,రసం అడిగినా, పచ్చడి అడిగినా వాళ్ళు ముఖం వాచేటట్లు సప్లయర్స్ చివాట్లుపెడతారు. టిటిడికి ఆదాయం కేవలం భక్తుల విరాళాలు, కానుకలు మాత్రమే. వైకుంఠ పురంనుంచి వెంకన్న తీసుకొచ్చిన నిధులు కాని, నిక్షేపాలు కాని ఎక్కడా వున్నట్లు దాఖలాలు లేవు. సిబ్బంది జీతభ త్యాలు కూడా భక్తుల విరాళాలు, కానుకలతోనే వస్తాయి. అటువంటి భక్తులను ఈటి టిడి సిబ్బంది సెక్యూరిటీ సిబ్బంది విజిలెన్స్ వాళ్ళు విచక్షణ రహితంగా ఒక విషపు రుగును చూసినట్లు భక్తులు వాపోతున్నారు.

ప్రతిఒక్క నిరుపేదకు ఇల్లు కట్టిస్తాం





నెల్లూరు (కలెక్టరేట్), మనం న్యూస్, డిసెంబర్ 31:ఇళ్లు లేని ప్రతి పేదవానికి వారి కోరిక మేరకు ప్రభుత్వం సూచించిన మూడు రకాల ఇళ్లు కట్టించి ఇవ్వడం జరుగుతుందని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. ఆదివారం సాయంత్రం స్థానిక జనార్ధనరెడ్డి కాలనీలో నిర్మితమవుతున్న గృహ సముదాయ ప్రాంగణంలో లబ్దిదారులకు ముఖాముఖి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని 110 మున్సిపాలిటీలలో 98 మున్సిపాలిటీలలో గృహసముదాయాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. నెల్లూరు జిల్లాలో ఆత్మకూరు, గూడూరు, నాయుడుపేట, వెంకటగిరి తదితర ప్రాంతాల్లో పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 43 వేల ఇళ్లను మంజూరు చేశామని, అవసరం మేరకు మరో 10 వేల ఇళ్లు కూడా మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తొలిసారిగా రాష్ట్రంలోని షీర్‌వాల్ టెక్నాలజీతో అత్యాధునికంగా అన్ని వసతులతో గృహ నిర్మాణం చేపట్టినట్లు వివరించారు. జిల్లా మొత్తం మీద 73 వేలఇళ్లు లక్ష్యంగా కాగా, రాష్ట్రంలోని 5 లక్షలపైగా ఇళ్లు నిర్మాణం చేపట్టినట్లు ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఎండి దివాన్, పురపాలక శాఖ డైరెక్టర కన్నబాబు, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, స్థానిక కార్పొరేటర్ ఎస్‌కె.సల్మా తదితరులు పాల్గొన్నారు.

దుగరాజపట్నం కెనాల్ అభివృద్ధికి రూ.2.5 కోట్లు

దుగరాజపట్నం కెనాల్ అభివద్ధికి రూ.2.5 కోట్లు, మరియు గూడూరు చెరువు కట్టను సుందరీకరణ మరియు ధృడపరచుటకై రూ.1.5 కోట్లు మంజూరు చేసినట్లు గ్రీన్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మార్చి 31, 2018 నాటికి పనులు పూర్తి చేయనున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు. ఆదివారం స్థానిక గోమతి నగర్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో జరిగిన ఇరిగేషన్, మున్సిపల్, టూరిజం శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశం అనంతరం మంత్రి విలేకరులతో మాట్లాడుతూ కనుపూరు కాలువపై 2,400 మోటార్లు అనధికారికంగా సాగునీటికై వాడుతున్నారని, వీటిని రెండు లేదా మూడు రోజులు మాత్రమే అధికారికంగా నీటిని విడుదల చేయడం జరుగుతుందన్నారు. బండేపల్లి కాలువకు నీరు అందనందున వ్యతిరేకంగా నీటిని పంపు చేయుటకు రూ.50 లక్షలకు ఇఎస్‌సి అనుమతి తీసుకున్నామన్నారు. కనుపూరు కాలువపై 10 వేల ఎకరాల ఆయకట్టు వున్నదని వివరించారు. తెలుగుగంగ ద్వారా కండలేరు నుంచి చెన్నైకు 650 క్యూసెక్కుల వంతున నీటిని అందజేస్తామన్నారు. అదేవిధంగా 274 చెరువులను నింపుటకై 10, 300 క్యూసెక్కుల వంతున నీరు విడుదలకు చర్యలు తీసుకున్నామన్నారు. కండలేరు నుంచి 3.69 టీఎంసీల నీటిని అందించుటకు రాష్ట్ర ముఖ్యమంత్రి అనుమతి తీసుకున్నామన్నారు. కండలేరు ద్వారా 274 చెరువులను నింపుట ద్వారా 70 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తామని, చివరి ఆయకట్టు వరకు నీరు అందించి ప్రతి పైరును కాపాడుకునేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కలిగిరి రిజర్వాయర్ పరిధిలో రెండు చెక్‌డ్యామ్‌ల నిర్మాణానికి అనుమతులు మంజూరయ్యాయన్నారు.

ఫ్లెమింగో ఫెస్టివల్‌కు రూ.6 కోట్లు మంజూరు

పర్యాటక అభివృద్ధిలో భాగంగా జనవరి 7, 8, 9 తేదీలలో నిర్వహించనున్న ఫ్లెమింగో ఫెస్టివల్‌కు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం రూ.6 కోట్లు మంజూరు చేసిందని మంత్రి నారాయణ తెలిపారు. అందులో రూ.3 కోట్లు పండుగ ఖర్చులకై, మరో మూడు కోట్లు పర్యాటకానికి అవసరమైన మౌలిక వసతుల ఏర్పాటుకు కేటాయించామన్నారు. స్వదేశీ దర్శనం కింద రూ.6 కోట్లతో పర్యాటక అభివృద్ధిలో భాగంగా చర్యలు తీసుకున్నామని, అందులో నెల్లూరు చెరువుపై వాకింగ్ ట్రాక్, సుందరీకరణకు రూ.20 కోట్లు వెచ్చించనున్నట్లు మంత్రి తెలిపారు. మిగిలిన నిధులతో మైపాడు, రామతీర్థం, ఇసుకపల్లి, బివి.పాళెం తదితర ప్రాంతాల్లో చేయాల్సిన పనులను మార్చి 31, 2018 నాటికి పూర్తి చేయడం జరుగుతుంద న్నారు. విడతలవారీగా నెల్లూరు చెరువును అభివృద్ధి చేస్తామని ఆయన వివరించారు. రాష్ట్రంలో 110 మున్సిపాలిటీలలో అన్ని మున్సిపల్ పాఠశాలల్లో పాఠశాలల పునః ప్రారంభం నాటికి ప్రతి పాఠశాలకు 40 కంప్యూటర్లు అందజేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్పొరేట్, సామాజిక నిధులు రూ.25 కోట్లతో 70 వేల బెంచీలను అందించనున్నట్లు ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కరికాల వల్లవన్ , పురపాలక శాఖ డైరెక్టర్ కన్నబాబు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరు

ఎమ్మెల్యే, మాజీ జెడ్పి ఛైర్మన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర శుభాకాంక్షలు



బంగారుపాళ్యం,డిసెంబరు 31,(మనం న్యూస్)ః డాక్టర్ కుమార్ రాజా రాష్ట్ర ప్రజలకు పూతలపట్టు నియోజక వర్గ ప్రజలకు నూతన సంవత్సరం సందర్భంగా ప్రజలకు వైసీపీ నాయకులకు అధికారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాటా ్డుతూ...ఉదయాన్నే ప్రజలు దేవుణ్ని పూజించి భక్తిశ్రద్ధలతో సంవ త్సర కాలం పిల్లపాపలతో సుఖసంతోషాలతో ఉండాలన్ని మరోకసారి విజ్ఞప్తి చేస్తున్నారు.

నూతన సంవత్సరం సందర్భంగా శుభాకాంక్షలు



బంగారుపాళ్యం,డిసెంబరు 31,(మనం న్యూస్)ః మండలంలోని మండల ప్రజలకు నూతన సంవత్సరం సందర్భంగా అధికారులకు, మండల పార్టీ నాయకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలి పారు.మండలంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలన్ని దేవుణ్ని పూజించి, గురువు దేవంతో ప్రార్థించి తమ సమస్యలను పరిష్కరించే విధంగా సూచించారు.

విద్యార్థులకు స్టడీమెటీరియల్ పంపిణి

గంగవరం,డిసెంబరు31,(మనంన్యూస్)ః మండలంలోని పతి ్కొండ ఉన్నత పాఠశాల యందు 10వతరగతి విద్యార్థులకు పత్తికొండ వాస్తవ్యులు శ్రీ విమలేష్ ఆధ్వర్యంలో స్టడీమెటీరియల్ పంపిణీ చేశా రు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ బాబు మాట్లా డుతూ...దాతలు ఇచ్చిన పుస్తకాలను బాగా చదువుకొని మంచి మార్కులు సాధించవలసినదిగా కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రంగప్ప నాయుడు, పాఠశాల శాశ్వత ఆహ్వానితులు బద్రి, శికుమార్, జనవిజ్ఞాన వేదిక జిల్లా మాజి అధ్యకుడు గిరిధర్ మూర్తి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

యస్టీయు నూతన సంవత్సర కాల్యెండర్, డైరీ ఆవిష్కరణ



బైరెడ్డిపల్లి,డిసెంబరు 31 (మనం న్యూస్)ః మండల కేంద్రంలోని యంఆర్సి కార్యాలయం నందు శుక్రవారం యంఈఓ సాయిలీల యస్టియుజ నూతన సంవత్సర కాల్యెండర్, డైరీని ఆవిష్కరించా రు.ఈ సందర్భంగా యస్టియు ప్రధాన కార్యదర్శి జానార్ధన్ గుప్తా మాట్లాడుతూ...మండలంలోని ప్రతి పాఠశాలలకు నూతన సంవత్సర క్యాలెండర్ను పంపిణిచేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్ర మానికి అధ్యకులు రాజగోపాల్ రెడ్డి, జిల్లా కౌన్సిలర్లు చెతన్య, షణ్ము గం, మోహన్, ఆర్థిక కార్యదర్శి భరత్కుమార్, సిపియం కన్వీనర్ కుమార్, సభ్యులు చంద్రప్ప, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

హెల్మెట్ తప్పని సరిగ్గా వాడండి

- ప్రమాదాలను ఆరికట్టండి
- యస్ఐ నెట్టి కంఠయ్య

బంగారుపాళ్యం,డిసెంబరు31,(మనంన్యూస్)ః బెంగుళూరు చెన్నై జాతీయ రహదారి ద్విచక్ర వాహనదారులు, కారు డ్రైవర్లు హెల్మెంటు, కారు సీటుబెల్టు తప్పని సరిగ్గా వాహనం నడిపేటప్పుడు వాడాలన్ని బంగారుపాళ్యం ఎస్ఐ నెట్టి కంఠయ్యఆదివారం నలగాంపల్లి జాతీయ రహదారి ప్రక్కనే ప్రైవేటు పెట్రోల్ బంకు వద్ద వాహనదారులకు సూచనలు తెలిపారు.అలాగే ప్రతి ఒక్కరు వాహ నం నడిపేటప్పుడు ఈ నినంధనలను పాటిస్తే ప్రమదాలను ఆరికట్ట వచ్చున్నారు.అనంతరం ఈ జాతీయ రహదారి కావడంతో రోజురోజుకు వేలా ది వాహనాలు వెళ్ళుతుంటాయి ఈ ప్రమాదాలను ఆరికట్టడానికే ఈ నిబంధ నలు అన్నారు.ప్రతి ఒక్కరు హెల్మెంటు తప్పినిసరిగ్గా వారి యొక్క రికార్డు వాహనంలో ఉండాలన్నారు.జాతీయ రహదారిపై గత 3 రోజులకు ముందు ఓ కర్ణాటక బస్సు, కారు ఢీకొన్ని మహిళలు మఅతి చెందారు.ఇవన్నీ ఆరికట్టడానికే



ప్రతి వాహనదారుడు హెల్మెంటు తప్పనిసరిగ్గా ఉపయోగించాలన్నారు. ఈకార్యక్రమంలో పోలిసులు సురేంద్ర, సురేష్, శివకుమార్, సిపిఓలు లింగా రెడ్డి, రాము, దుర్గా ప్రసాద్, వినయ్ పలువురు సిపిఓలు పాల్గొన్నారు.

జన్మభూమి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

- మండలంలో హెచ్యం అందరూ సహకరించండి
- యంఈఓ నాగేశ్వర్ రావు, తహశీల్దార్ మురళీ, సిడిపిఓ నిర్మల



సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

బంగారుపాళ్యం డిసెంబరు 31,(మనం న్యూస్)ః జనవరి 2వ తేది నుండి మండలంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మండలంలో జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని 98 పాఠశాల హెచ్యంలకు స్థానిక యంపిడిఓ కార్యా లయ ఆవరణంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.అలాగే తహశీల్దార్ మురళీ వీఆర్ఓలకు జన్మభూమి మాఊరు కార్యక్రమంలో ప్రతి ఒక్కరు స్థాని గ్రామాల్లో సమస్యలు తెలుసుకొని పరిష్కరించేందుకే మా జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు.అంతకుముందు సిడిపిఓ నిర్మల అంగన్వాడీ కార్యకర్తలకు జన్మభూమి మాఊరు కార్యక్రమంలో ప్రతి ఒక్కరు స్థాని సమస్యలు రాకుండా చూడడమే అంగన్వాడి కార్యకర్తల బాధ్యత అని సూచనలు, సలహాలు ఇచ్చారు.మండలంలో అధికారులు అందరూ కలసి జన్మ భూమి మాఊరు కార్యక్రమంలో మండలంలో విజయవంతం చేయాలన్ని అధికారులకు తెలిపారు.వీరందరూ గ్రూపులుగా పంచాయితీల్లో ఏ సమస్య ఉన్న వెంటే పరిష్కరించాలని తెలిపారు.ఈ గ్రూపులో స్పెషల్ ఆఫీసర్గా యంపి డిఓ దయానందం, తహశీల్దార్ మురళీ, యంఈఓ నాగేశ్వర్ రావు, నిర్మల ఉంటారని తెలిపారు.ఈ జన్మభూమి కార్యక్రమాన్ని ప్రతి ఒక్క అధికారులకు విజయవంతం చేయాలన్ని సూచించారు.ఈ కార్యక్రమంలో పలు హెచ్యంలు, అధికారులు పాల్గొన్నారు.

నూతన సంవత్సరంటూ అల్లర్లు చేస్తే చర్యలు తప్పవు

రామకుప్పం,డిసెంబర్31, మనంన్యూస్ః కుప్పం సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ ఆదేశాలమేరకు రామకుప్పం మండల పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు ఉత్తర్వు ప్రకారం ఆదివారం ఉదయం నుండి రామకుప్పం మండలానికి సంబంధించిన అన్నిగ్రామాల్లో నూతనసంవత్సరమంటూ డిసెంబర్ ఆదివారం రాత్రి నుండి 2018 జనవరి మొదటి తేది వరకు మద్యం సేవించడం ద్విచక్రవాహనాల్లో తిరిగి అల్లర్లు చేయడం వంటివి చేయరాదని ప్రచారంద్వారా హెచ్చరించారు. రామకుప్పం లో ప్రధానరహదారినందు ఆదివారం సాయంత్రం 4గంటలకు పోలీసులు ప్రచారబాగంగా,యువకులు రాత్రుల సమయంలో జనవరి నూతనసంవత్సరమని మద్యంసేవించి ద్విచక్రవాహనాల్లో తిరిగి అల్లర్లు చేస్తే కటిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు,అర్థరాత్రి టపాకాయలు బాణసంచా పేల్చరాదని కేక్లు కట్ చేసి కేకలు అరుపులు చేయరాదని రామకుప్పం పోలీసులు ప్రచారం ద్వారా హెచ్చరించారు.

చిత్తూరు

సమాజానికి మార్గ దర్శకులు గురువులు

- డిఎస్‌పి వెంకటకిషోర్



శ్రీకాళహస్తి , డిసెంబర్ 31 , మనం న్యూస్ః సమాజానికి మార్గ దర్శకులు గురువులని శ్రీకాళహస్తి డిఎస్‌పి వెంకటకిషోర్ పేర్కొన్నారు. ఆదివారం ఎస్‌టియు ఉపాధ్యాయ సంఘం తయారు చేసిన క్యాలెండర్, డైరీని డిఎస్‌పి ఆవిష్కరించారు. ఈ సందరేంగా డిఎప్‌పి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి దైవంతో సమానమన్నారు. సమాజానికి మార్గదర్శకులు గురువులన్నారు. తల్లిదండ్రుల తరువాత అంతని స్ధానాన్ని ఉపాధ్యాయులు అలంకరించినట్లు చెప్పారు.గురువులు దైవంతో సమానమన్నారు. విద్యార్ధులను మంచి పౌరులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే అన్నారు. ఉపాధ్యాయులు సైతం బాధ్యతతో తమ విధులు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు రాష్ట్ర నాయకులు యువశ్రీ మురళి, వెంకటసుబ్బయ్య, రామకృష్ణ, కృష్ణయ్య, రవి, సిపిఐ ఏరియా కార్యదర్శి జనమాల గురవయ్య, మధుసూదన్‌రావు, రమేష్ పలువురు పాల్గొన్నారు.

తిరుపతిలో నూతన సంవత్సర వేడుకలు

తిరుపతి కల్చరల్, డిసెంబర్ 31, మనం న్యూస్ః పవిత్రపుణ్యక్షేత్రమైన తిరుపతిలో పాత సంవత్సరానికి వీడ్కోలు కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ వేడుకలు ఆదివారం అర్ధరాత్రి ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పట్టణంలోని అనేక స్టార్ హోటళ్ళు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. దానిలో భాగంగా స్థానిక ఆర్టీసి బస్టాండు ఎదురుగా వున్న కెన్సెస్ హోటల్‌లో, రేణిగుంట రోడ్డులోని బ్లిస్ హోటల్‌లో తిరుచానూరు రోడ్డులోని గ్రాండ్ రిడ్జ్ హోటల్‌లో అక్కారంపల్లిలోని హోటల్ మానస సరోవర్ హోటల్‌లో ఈ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అనేక సాంస్కృతిక కార్యక్రమాలు హోటల్ యజమానులు నిర్వహించారు. ఇందులో ఆదివారం అర్ధరాత్రి 12గంటలకు కేక్‌ను కట్‌చేసి ఒకరినొకరు నూతన ఆంగ్లసంవత్సరాది శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా కొన్ని చోట్ల ప్రజలు టపాసులను విరివిగా కాల్చారు. క్రైస్తవ దేవాలయాలు నూతన శోభతో అలంకరించబడ్డాయి. ఎలక్ట్రికల్ డెకరేషన్‌లు,క్రీస్తు సందేశాలతో, ఆటల పాటలతో క్రైస్తవులు పండగలు వైభవంగా చేసుకున్నారు.

తిరుపతిలో 'చిత్తూరు నాగయ్య' విగ్రహం ఏర్పాటు చేయాలి

తిరుపతి కల్చరల్, డిసెంబర్ 31, మనం న్యూస్ః ప్రముఖ చలన చిత్ర నటుడు , దర్శన నిర్మాత అయిన స్వర్గీయ 'చిత్తూరు నాగయ్య' యొక్క కాంస్య విగ్రహాన్ని తిరుపతిలో ఏర్పాటు చేయాలని ప్రముఖ న్యాయవాది, తిరుపతి బ్రాహ్మన సమాజ కార్యదర్శి, బిజేపీ నాయకులు, కొత్తపల్లి అజయ్‌కుమార్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం స్థానిక సమాజంలోని కార్యాలయంలో జరిగిన చిత్తూరు నాగయ్య 44వ వర్ధంతి సభకు ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిత్తూరు నాగయ్య రాష్ట్రంలో తొలిసారిగా లక్ష రూపాయల పారితోషికం తీసుకొన్న తొలి వ్యక్తి. ఈయన కొన్ని సినిమాలు తీసి దర్శకత్వం వహించారు. యోగి వేమన, భక్తపోతన వంటి సినిమాలకు ప్రజాదరణ లభించింది. ఈయనకు ప్రభుత్వంపరంగా పద్మశ్రీ బిరుదు కూడా వచ్చింది. ఈయన తన నిజ జీవితంలో అనేక మంది పేద ప్రజలకు దానధర్మాలు చేసేవారు. చివరికి ఆయన అంత్యక్రియలకు మద్రాసులోనే కొంతమంది సినీ కళాకారులు చందాలు వేసుకొని చేయాల్సి వచ్చిందని కొందరు సినీ ప్రముఖులు తెలియచేస్తున్నారు. ఆయన చాలా నిరాండంబరమైన వ్యక్తి. ఆయన వేసిన వేషాలు కూడా చాలా సహజంగా ఉండేవి. తండ్రిగా, జడ్జిగా, న్యాయవాదిగా, డాక్టర్‌గా, క్యారెక్టర్ యాక్టర్‌గా వేసేవాడు. ఈ కార్ర్యక్రమంలో పి.ఎన్. హరగోపాల్, కోనేటి సుబ్బరాజు, ఎం. గజేంద్రనాయుడు, పి.సుధాకర్, వీరాచారి, టికెఎస్ రాజన్, లక్ష్మీ, శ్యాంసుందర్, పవన్‌కుమార్, అప్పయ్య శాస్త్రి, గణేషన్ తదితరులు పాల్గొన్నారు.

రాజన్న రాజ్యానికి ప్రజాసంకల్పయాత్ర నాంది

- రాష్ట్ర పార్టీ మహిళా ప్రధాన కార్యదర్శి జి . షమీం అస్లాం



మదనపల్లె,డిసెంబర్ 31, మనం న్యూస్ః జగన్ కేవలం వైఎస్‌ఆర్ వారసుడు మాత్రమే కాదని ... వైఎస్‌ఆర్ ఆశయాలు ఆకాంక్షల ప్రతిరూపం అని రాష్ట్ర పార్టీ మహిళా ప్రధాన కార్యదర్శి జి. షమీం అస్లాం నేదిక్కడ అన్నారు.ఆదివారం జగన్ ప్రజా సంకల్ప యాత్ర తంబళ్లపల్లె నియోజకవర్గం లోని ఎద్దులవారి పల్లె లో ఆరంభమైంది ఈ నేపథ్యం లో రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి దిశానిర్దేశం లో షమీం అస్లాం,తమ పార్టీ అనుచర గణం తో కలసి గత పక్షం రోజులుగా తమ స్వంత ప్రాంతమైన ములకలచెరువు మండలం లో విస్తృతంగా పర్యటించారు.ఈ పక్షం రోజులు ఆమె పల్లె పల్లె కదం తొక్కారు. ప్రజాసంకల్పయాత్రను విజయవంతం చేయాలని ముమ్మర ప్రచారం చేశారు. మైనారీటిలతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేశారు. మసీదు కమిటీ నాయకులు సభ్యులతో కలిసి జగన్ సంకల్ప యాత్ర లక్ష్యాలను వివరించారు. జగన్ కేవలం వైఎస్‌ఆర్ వారసుడు కాదని ... వైఎస్‌ఆర్ ఆశయాలు లక్ష్యాలు .. సిద్ధాంతాల ప్రతిబింబమని జనాలకు వివరించారు. చంద్రబాబు లా ఆడిమాట తప్పడం వైఎస్‌ఆర్ కుటుంబం రక్తం లోనే లేదన్నారు ... రాజన్న రాజ్యం నాడు రామరాజ్యం అంటూ జనాలు ముక్త కంఠం తో కొనియాడారని షమీం అస్లాం గుర్తు చేశారు. అదునులో వర్షాలు .. ముక్కారు పంటలు చాలకాలం తర్వాత వైఎస్‌ఆర్ హయాంలోనే చూశామని చెప్పారు .

నాటి రాజన్న రాజ్యాన్ని చూసి కరవు రక్కసి హడలిపోయిందని ...యమధర్మరాజు జనాల ప్రాణాలు తీసుకొనేకి బిక్కచచ్చిపోయాడన్నారు. ఎన్నికల్లో చెప్పింది .. చెప్పనిదీ .. అన్ని హామీలు నిజం చేసిన జనహృదయనేత రాజశేఖర్ రెడ్డీ అని గుర్తు చేశారు. వ్యవసాయం దండగ అనుకునే కరవు రోజులు ఇతర పాలకుల హయాం లో చూశామని గుర్తు చేస్తూ ... వ్యవసాయం దండగ కాదు .. పండగ అని రుజువు చేసిన మహానాయకుడు రాజశేఖర్ రెడ్డి అని షమీం అస్లాం అన్నారు. మళ్లీ రాజన్న రామరాజ్యం జగన్ హయాం లో చూడబోతామని షమీం అస్లాం పేర్కొన్నారు. ప్రజాసంకల్ప యాత్ర రాజన్న రాజ్యంకు నాంది అని షమీం అస్లాం అన్నారు.

ప్రతి వార్డులో బిజెపి జెండా రెపరెపలాడాలి



శ్రీకాళహస్తిటౌన్, డిసెంబర్31, మనం న్యూస్ః పల్లెల నుండి పట్టణాల వరకు ప్రతి వార్డులో బిజెపి జెండా రెపరెపలాడాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు కోలా ఆనంద్ పేర్కొన్నారు.బిజెపి పట్టణ అధ్యక్షులు పగడాల రాజు ఆధ్వర్యంలో ఆదివారం మున్సిపల్ పరిధిలోని 13 వ వార్డులో పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న కోలా ఆనంద్ మాట్లాడుతూ బిజెపి నరేంద్రమోడి, అమిత్‌షాల ఆధ్వర్యంలో వరుస విజయాలతో విజయఢంకా మోగిస్తున్నట్లు చెప్పారు.రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో కూడా బిజెపి కీలకపాత్ర పోషించనున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలో పల్లెనుండి పట్టణం వరకు పార్టీ జెండా రెపరెపలాడనున్నట్లు చెప్పారు. పార్టీ అభివృద్ధికి ప్రతి కార్యకర్త శక్తివంచన లేకుండా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ పుష్ప, శ్యాము, ప్రదీప్, కార్తీక్, మురళి, నాయకులు గరికపాటి రమేష్‌బాబు, సుబ్రమణ్యంరెడ్డి, వజ్రం కిషోర్, సుకుమార్, పాండు, పద్మజ, జిలానీభాషా పలువురు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన

శ్రీకాళహస్తి ,డిసెంబర్ 31 మనం న్యూస్ః శ్రీకాళహస్తిలోని మార్కెట్ కమిటీ ఆవరణంలో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్యశిబిరానికి విశేష స్పంధన లభించింది. అరవకొత్తూరు మాజీ సర్పంచ్ అరిగొండ మునస్వామి మొదలియార్ జాపకార్ధం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందరేంగా డా. అశోక్‌కుమార్, కార్డియాలజిస్ట్, డా. హంసద్వనిఅశోక్‌కుమార్ ఎండి, డా. ప్రసాద్ తదితరులు ఆధ్వర్యంలో ఉచితంగా బి.పి, షుగర్, ఇ.సి.జి, 2డి ఇకో వ్యాధులకు ఉచితంగా చికిత్సలు నిర్వహించి మందులు ఇచ్చారు. శ్రీకాళహస్తి పట్టణంతోపాటు పరిసర ప్రాంతాలకు చెందిన వందల మంది రోగులు విచ్చేసి చికిత్సలు చేయించుకున్నారు. అక్కడే గుండె సంబంధిత వ్యాధులకు ఎక్స్‌రేలు తీశారు. మార్కెట్ కమిటీ అధికారులు, సిబ్బంది వైద్యులకు తమ వంత సహకారం అందించారు. వైద్యశిబిరానికి రోగులు బారులు తీరి నిలబడ్డారు.



సాంస్కృతిక కార్యక్రమాలకు 10లోపు దరఖాస్తు చేసుకోవాలి

- ఇఓ భ్రమరాంబ

శ్రీకాళహస్తిడిసెంబర్31 మనం న్యూస్ః శ్రీకాళహస్తీశ్వరాలయం ఆధ్వర్యంలో జరిగే మహాశివరాత్రి బ్రమ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించే సాంస్క తిక కార్యక్రమాలకు జనవరి నెల10 తేదీ లోపు దరఖాస్తులు నమోదు చేసుకోవాలని ఇఒ బ్రమరాంబ పేర్కొన్నారు. ఆదివారం ఆలయంలోని పరిపాలనా భవనంలో మహాశివరాత్రి ఉత్సవాలపై ఆలయ ప్రధాన అర్చకులు, ఉద్యోగులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందరేంగా ఇఒ మాట్లాడుతూ 2017 మహాశివరాత్రి ఉత్సవాలను దృష్టిలో ఉంచుకుని అంతకన్నా మెరుగైన ఏర్పాట్లు చేసేందుకు ఆలయ అధికారులు, సిబ్బంది కృషి చేయాలన్నారు. అందరి సంయుక్త కృషితో ఉత్సవాలు విజయవంతం చేసేందుకు సహకరించాలన్నారు. అలాగే సాంస్క తిక కార్యక్రమాల్లో పాల్గొనదలచిన వారు జనవరి 10లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

ఈ సమావేశంలో పలువురు ఆలయాధికారులు, సిబ్బం ది, అర్చకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఇఒ బ్రమరాంబ

చిన్నేటిలో అక్రమంగా నీరు తోడేస్తున్నారు

● ఆగ్రహం వ్యక్తం చేస్తున్న రైతులు



శాంతీపురం, డిసెంబర్ 31, మనం న్యూస్: మండలంలోని గడ్డూరు సమీపంలో ఓ కాంట్రాక్టర్ నిర్మాణ పనులకోసం నిబంధనలకు విరుద్ధంగా చిన్నేటి వంకలో నీటిని అక్రమంగా మోటార్లతో తోడి తరలిస్తున్నాడు. గత 14 సంవత్సరాలు తీవ్ర కరువుని ఎదుర్కొని ఈ యేడు కురిసిన వర్షాలకు చిన్నేటి వంకకు నీరు చేరి సమీపంలోని వ్యవసాయ బోర్లు, బావులు రీచార్జి అయ్యాయని రైతులు తెలిపారు. అయితే చెరువుల్లో నీటిని ఇతర అవసరాలకు వినియోగించకూడదని ప్రభుత్వ నిబంధనలు ఉన్నప్పటికి విజలాపురం కేజిఎఫ్ రోడ్డు విస్తరణ పనులు చేస్తున్న కాంట్రాక్టర్లు చిన్నేటిలో బారీ మోటార్లను ఉపయోగించి ట్యాంకర్లు, జెల్లి ట్రిపర్లకు నీటిని పట్టుకుని అక్రమంగా తరలిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఇలా గత నెల రోజులుగా రోజుకు పదికి పైగా ట్యాంకర్ల నీటిని తోడేస్తుండడంతో ఇప్పటికే ఏటిలో 5 అడుగుల మేరకు నీటి మట్టం తగ్గిపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ తంతు ఇలా జరుగుతుంటే ఏటికి మోటార్లు బిగించిన రైతులకు సంబందించిన మోటార్లు, విధ్యుత్ కనెక్షన్లను అధికారులు కత్తిరించి పట్టుకెళ్తున్నారు. అయితే చెరువులు, కుంటల్లో ఉన్న నీటిని ఎలాంటి అనుమతులు లేకుండా చట్ట విరుద్ధంగా కాంట్రాక్టర్లు తరలిస్తున్న పట్టించుకోవడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కోట్ల రూపాయలు కాంట్రాక్టు పనులు చేజిక్కించుకున్న కాంట్రాక్టరు నీటిని మరోచోట కొనుక్కోవాలి కానీ చెరువులు, కుంటల్లో ఉన్న నీటిని తరలిస్తే ఉపేక్షించేది లేదని రైతలు హెచ్చరిస్తున్నారు. అక్రమంగా చెరువు నీటిని ట్యాంకులకు నింపుతున్న కాంట్రాక్టు సిబ్బందిని అడ్డుకోగా వారు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారుల అనుమతితో తీసుకెళ్తున్నామని చెప్పారని రైతులు చెబుతున్నారు. ఈ విషయమై స్థానిక ఇరిగేషన్ ఏఇ ఆంజినేయులను వివరన కోరగా తాము ఎవ్వరికీ చెరువు నుంచి నీటిని తోడేందుకు అనుమతులు ఇవ్వలేదని, అలా ఎవరైనా తరలించడానికి ప్రయత్నిస్తే చట్టపరమైన చ్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అక్రమంగా చెరువు నీటిని తరలించడాన్ని అరికట్టాలని రైతులు కోరుతున్నారు.

రూ.4 కోట్లతో ఈ-రిక్షాల కొనుగోలు



తిరుపతి కార్పొరేషన్, డిసెంబర్ 31, మనం న్యూస్ః తిరుపతి నగరపాలిక సంస్థకు అవసరమైన 50 ఈ-రిక్షాల కొనుగోలుకు స్మార్ట్‌సిటీ పాలకమండలి సమావేశంలో సభ్యులు ఆమోదం తెలిపారు. తుడా కార్యాలయంలో జిల్లా పాలనాధికారి పీఎస్ ప్రద్యుమ్న అధ్యక్షతన జరిగిన స్మార్ట్‌సిటీ పాలకమండలి సమావేశంలో ప్రధానంగా మూడు అంశాలపై చర్చించి ఆమోదం తెలిపారు. పాలకమండలి తీర్మానాలను నగరపాలిక కమిషనర్ హరికిరణ్ వివరించారు. నగరంలోని స్మార్ట్‌సిటీ ప్రతిపాదిత 746 ఎకరాలలో ఉన్న నాలుగు ప్రాథమిక పాఠశాలల్లో ఈ-హెల్త్ ప్రాజెక్టును ప్రారంభించేందుకు సభ్యులు ఆమోదం తెలిపారని, దిల్లీకి చెందిన హెల్త్‌సెట్ గో అనే సంస్థ విద్యార్థుల సంపూర్ణ సంరక్షణ బాధ్యతలు చేపడుతుందన్నారు. ఇందుకోసం రూ.10 లక్షలు కేటాయించామని వివరించారు. ఈ-పాఠశాలల బలోపేతం కోసం కొత్తగా రూ.13లక్షలతో ఈ-తరగతి గది అనే ప్రాజెక్టును ప్రయోగాత్మకంగా సిద్ధం చేస్తున్నామని, ఐఎల్ అండ్ ఎస్ఎఫ్ అనే సంస్థకు ఈ- తరగతి గది ప్రాజెక్టు నిర్వహణకు అనుమతించామని చెప్పారు. నగరంలో కాలుష్య నియంత్రణ కోసం తొలిదశలో బ్యాటరీ ఆధారంగా నడిచే ఈ-రిక్షాలను కొనుగోలు చేసేందుకు రూ.4 కోట్ల వ్యయం అవుతుందని, హైదరాబాద్‌కు చెందిన గయం అనే సంస్థకు రిక్షాల సరఫరా, మూడేళ్ల నిర్వహణ బాధ్యతలు అప్పగించినట్లు వివరించారు.

చిత్తూరు

ఆరోగ్య పథకాల సద్వినియోగంతో, మాతశిశు మరణాల అదుపు సాధ్యం

నూతన సంవత్సర శుభాకాంక్షలు

● అనంతపురం రేంజ్ డి.ఐ.జి జె. ప్రభాకర్ రావు



గంగవరం, డిసెంబరు 19,(మనం న్యూస్)ః ఆరోగ్య పథకాల [illegible] డాక్టర్ యుగాంధర్ తెలిపారు.గంగవరం ప్రాథమిక ఆరోగ్య [illegible] డి.ఐ.జి జె ప్రభాకర్ రావు [illegible] 2018 [illegible] నూతన సంవత్సర శుభాకాంక్షలు [illegible] జరుగుతుందన్ని ఫలితంగా ఆరోగ్యకర [illegible] తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండయ్య, ఆరోగ్య వైద్యాధికారి [illegible], పరిక్షకులు, సిబ్బంది [illegible]

యధేచ్ఛగా గ్రావెల్స్ అక్రమ రవాణా పట్టించుకోని అధికార గణం



ఆరెమ్మ పార్థీవదేహాన్ని సందర్శించిన ఆర్.వి.సుబాష్ చంద్ర బోస్

చంద్రగిరి, డిసెంబర్ 31, [illegible] కవర్గ కేంద్రం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు [illegible] చంద్రగిరిలో యధేచ్ఛగా గ్రావెల్స్ అక్రమ రవాణా జరుగుతున్నా పట్టించుకోని అధికారగణం. చంద్రగిరి మండలం మిట్టపాళ్యం గ్రామ [illegible] సర్వే నెంబరు 379 అని, ఈ భూమి సి.మల్లవరం గ్రామ వాసి అయిన ఎం.వెంకట్రామనాయుడు [illegible] గుర్తించడం జరిగింది. ఈయన తన పొలంలోని మట్టిని చెర్లోపల్లిలోని ఇటుక బట్టీలకు [illegible] లీజుకు ఇవ్వడం జరిగిందని సమాచారం. ఈయన చెర్లోపల్లి [illegible] బట్టీల వారికి తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈ తతంగం గల రెండు నెలలుగా జరుగు [illegible] మైనింగ్ అధికారులు సంబంధించిన [illegible]

ఈనెల 21వ తేదిన వైయస్ఆర్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

ఎమ్మెల్యే సునీల్ కుమార్

[illegible] జాతీయ రహదారి మీదుగా మొగిలీశ్వర

దినఫలం (జనవరి 1)

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1)

ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. దేవాలయాల సందర్శనకు అవకాశం ఉంది. కొత్త సంవత్సరం బాగానే మొదలవుతుంది. ఆదాయం ఆశాజనకంగా ఉంటుంది. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి. వినోద కాలక్షేపం చేస్తారు.

వృషభం (కృత్తిక 2, 3, 4, రోహిణి, మృగశిర 1, 2)

ఉద్యోగంలో కొత్త బాధ్యతలు మీద పడతాయి.శని, గురు గ్రహాలు ప్రతికూలంగా ఉండడం వల్ల ప్రతి పనీ ఆలస్యంగా పూర్తవుతుంటుంది.వృత్తి ఉద్యోగాల్లో పరిస్థితులు అనుకూలంగానే ఉంటాయికానీ,ఇంటిపరిస్థితులేప్రతికూలంగా ఉంటాయి.

మిథునం (మృగశిర 3, 4, ఆర్ద్ర, పునర్వసు 1.2. 3)

కొత్త సంవత్సరం బాగానే ప్రారంభం అవుతుంది. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ప్రేమలు ఫలిస్తాయి. పెళ్లి కుదిరే అవకాశం ఉంది. సమీప బంధువులొకరి ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది. పనులలో ఆటంకాలు ఎదురవుతాయి.

కర్కాటకం (పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

కొత్త సంవత్సరం మిశ్రమ ఫలితాలతో ప్రారంభం అవుతుంది. స్థాన చలనానికి అవకాశం ఉంది. ఆదాయం బాగానే ఉంటుంది. స్నేహితుల మీద డబ్బులు ఖర్చులు చేస్తారు. బంధువులు ముఖం చాటేస్తారు. మీ ఆరోగ్యం నిలకడగానే ఉంటుంది.

సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1, 2, 3)

కొత్త సంవత్సరం కొన్ని ప్రతికూలతలతో ప్రారంభం అవుతుంది. ఆదాయానికి, ఆరోగ్యానికి లోటు ఉండదు. ఇంటా బయటా ఒత్తిడి పెరుగుతుంది. తోబుట్టువులతో విభేదాలు తలెత్తవచ్చు. విందులు వినోదాల్లో పాల్గొంటారు.

కన్య (ఉత్తర 4, హస్త, చిత్త 1, 2)

కొత్త సంవత్సర ప్రారంభం బాగానే ఉంటుంది. ఆదాయం పెరుగుతుంది. అయితే ఖర్చులు పెరుగుతాయి. కోర్టు కేసులు పరిష్కారం అవుతాయి. ఉద్యోగంలో పని భారం పెరుగుతుంది. ఇంట్లో ఎవరితోనూ వాదోపవాదాలకు దిగకండి.

తుల (చిత్త 3, 4, స్వాతి, విశాఖ 1, 2, 3)

కొత్త సంవత్సరం ఫలితాలు మిశ్రమంగా ఉన్నాయి. ఇంట్లో పిల్లలతో కాలక్షేపం చేస్తారు. ఇల్లు కొనాలనే ఆసక్తి పెరుగుతుంది. ఉద్యోగంలో బదిలీ సూచనలున్నాయి. బాధ్యతలు పెరుగుతాయి. పెళ్లి సంబంధాలు కుదురుతాయి.

వృశ్చికం (విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

కొత్త సంవత్సరంలో బంధుమిత్రులతో శుభ కార్యాల్లో పాల్గొంటారు. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ఆదాయానికి మించి ఖర్చు పెరుగుతుంది. ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కుతారు. మానసిక ప్రశాంతత తగ్గుతుంది.

ధనస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

కొత్త సంవత్సరం బాగానే ప్రారంభం అవుతుంది. అదనపు ఆదాయం కోసం ప్రయత్నాలు చేస్తారు. బంధుమిత్రుల రాకపోకలు ఎక్కువవుతాయి. ఇల్లు మారే సూచనలున్నాయి. ప్రమోషన్ వచ్చే అవకాశం ఉంది.

మకరం (ఉత్తరాషాఢ 2,3,4, శ్రవణం, ధనిష్ఠ 1,2)

కొత్త ఏడాది బాగానే ప్రారంభం అవుతుంది. నచ్చిన ఉద్యోగానికి మారతారు. ఖర్చులు ఆదాయంతో పోటీపడతాయి. ప్రేమ వ్యవహారాలు బెడిసికొట్టే అవకాశం ఉంది. పిల్లలు చదువుల్లో పురోగతి సాధిస్తారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి.

కుంభం (ధనిష్ఠ 3,4, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3)

కొత్త సంవత్సరం బాగానే అనుకూలంగానే ప్రారంభం అవుతుంది. ఆదాయానికి, ఆరోగ్యానికి ఢోకా ఉండదు. ప్రమోషన్ రావొచ్చు. పెళ్లి బాజాలు మోగుతాయి.

మీనం (పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

కొత్త సంవత్సరం మిశ్రమ ఫలితాలతో ప్రారంభం అవుతుంది. వ్యాపారం లేదా స్వయం ఉపాధిలో ఉన్నవారికి ఇది అనుకూల సమయం. ఉద్యోగులకు ఆదాయ వ్యయాలు సమానంగా ఉంటాయి. పెళ్లి సంబంధాలు కుదురుతాయి.

నూతన సంవత్సరానికి ఘనంగా ఆహ్వానం

బద్వేలు, డిసెంబర్ 31 (మనం న్యూస్):2017 సంవత్సర పాత జ్ఞాపకాలకు వీడ్కోలు, 2018 నూతన సంవత్సరానికి నూతన ఆశలు, ఆశయాలకు స్వాగతం పలుకుతూ ఆదివారం నుంచే ప్రజల సందడితో పట్టణమంతా కోలాహలంగా మారింది. ఈ ఆంగ్ల నూతన సంవత్సరంలో గతంలో కన్నా తాము, తమ స్నేహితులు, బంధువులు మరింత సంతోషంగా ఉండాలని కోరుకుంటూ డిసెంబరు 31వ తేదినుంచే ముందుగానే శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ముఖ్యంగా పల్లెల నుంచి పట్టణానికి వచ్చిన వారితో సాయంత్రం నుంచే బట్టలషాపులు, స్వీట్స్ మరియు బేకరిషాపులు కోలాహలంగా మారాయి. అంతేగాక మరికొంతమంది తమ స్మార్ట్‌ఫోన్ల ద్వారా ముందునుంచే వాట్సప్, ఫేస్‌బుక్ మేసేజీల రూపంలో శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ముఖ్యంగా చిన్న పిల్లలు తమ స్నేహితులకు పంచేందుకు ఆయా ఫ్యాన్సీ షాపుల వద్ద గ్రీటింగ్‌లు కొనుగోలు చేసి సంతోషాన్ని వ్యక్తం చేశారు. అలాగే రంగురంగుల విద్యుద్దీప కాంతితో మిరుమిట్లు గొలిపేలా అలంకరించిన చర్చిలు అందరినీ ఆకట్టుకున్నాయి. ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా చర్చిలలో అర్ధరాత్రి ప్రార్థనలతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.అలాగే యువత నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ రాత్రి సమయంలో పట్టణంలోని కూడళ్లలో మోటారు వాహనాలు తిప్పుతూ



తమ ఆనందాన్ని తెలుపుకున్నారు. అలాగే ఆయా కార్యాలయాలు, షాపులు, పలుచోట్ల పనిచేసే చిరుద్యోగులు తమ యజమానులకు శుభాకాంక్షలు తెలిపి వారిని సత్కరించుకునేందుకు జనవరి1వ తేదిన ధరలు పెరుగుతాయనే ఉద్దేశంతో 31వతేది సాయంత్రమే పూల దండలు, పండ్లు కొనుగోలు చేశారు.

బ్రహ్మంగారిమఠంలో జోరుగా మద్యం విక్రయాలు





బ్రహ్మంగారిమఠం, డిసెంబర్ 31 (మనం న్యూస్):మండల పరిధిలో మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నా అధికారులు మాత్రం మామూళ్ల మత్తులో మునిగిపోయి ఏమి పట్టించుకోకుండా బొద్యం చూస్తున్నారని మద్యం తాగి నడిరోడ్డులో వాహనాలకు అడ్డంగా పడుకుని ఉన్నా కూడా అధికారులు మాత్రం ఏమి పట్టించుకోకుండా ఉండడంపై మఠం పుణ్యక్షేత్రంలోనే ఇలా జరుగుతుందా అని యాత్రికులు ప్రశ్నించుకుంటున్నారు. ఇప్పటికే మండల పరిధిలో మద్యం విక్రయాలే కాకుండా, గంజాయి కూడా కొంతమంది పొకెట్ల రూపంలో తయారు చేసి రూ.30ల వంతున అమ్ముతున్నారని ధూమపాన ప్రియులు తెలిపారు. పుణ్యక్షేత్రంలోనే ఇలా జరుగుతున్నా ఎక్సైజ్ అధికారులు ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని గ్రామస్థులు, యాత్రికులు తెలుపుతున్నారు. బెల్టుషాపులు పెట్టిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టిన మాటలు ఏమైనట్లు అని గ్రామస్థులు, యాత్రికులు చర్చించుకుంటున్నారు.

ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులుగాని, పోలీసులు గాని బ్రహ్మంగారిమఠం పుణ్యక్షేత్రంలో గంజాయి మరియు మద్యం విక్రయాలు జరగకుండా చూడాలని దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు కోరుతున్నారు. మరికొంతమంది యాత్రికులు మద్యానికి బానిసలై మద్యం తాగి చివరకు ఛార్జీలకు కూడా లేకపోవడంతో చిల్లర అంగళ్లచుట్టూ తిరుగుతున్నారని దుకాణదారులు తెలుపుతున్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన మాసాపేట

రాయచోటి, డిసెంబర్ 31, మనం న్యూస్:స్థానిక మాసాపేటలోని సుగవాసి రాజారామ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి చిట్వేలి మహమ్మద్‌రఫీ రూపొందించిన ప్రాజెక్టు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనదని ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి తెలిపారు. ఆదివారం ఉదయం పాఠశాల నందు విద్యార్థికి ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జిల్లా స్థాయిలో డిసెంబరు నెలలో 29, 30వ తేదీలలో కడప నగరంలోని గాంధీనగర్ మునిసిపల్ హైస్కూల్ నందు నిర్వహించిన జవహర్‌లాల్‌నెహ్రూ సైన్సు, గణితం మరియు పర్యావరణ ప్రదర్శన2017 నందు ప్రదర్శించిన తమ ప్రాజెక్టు ప్రథమస్థానం పొందిందన్నారు. పాఠశాల భౌతికశా ఉపాధ్యాయుడు శ్రైం ఆంజనేయులు, విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో 9వ తరగతి విద్యార్థి మహమ్మద్‌రఫీ జీవవ్యర్థాల ప్రమాదాలు నిర్వహణ అనే అంశంపై ప్రాజెక్టును రూపొందించారన్నారు. రాష్ట్ర స్థాయిలో జనవరి 3, 4, 5వ తేదీల్లో నెల్లూరు నందు నిర్వహించే ప్రదర్శనకు తమ పాఠశాల ప్రాజెక్టును తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ప్రాజెక్టును రూపొందించిన విద్యార్థి మహమ్మద్‌రఫీ మాట్లాడుతూ ఆసుపత్రులలో ఉపయోగించే బయటపారవేసే వ్యర్థాలను సురక్షిత పద్ధతుల ద్వారా ఏవిధంగా నాశనం చేయవచ్చో తమ ప్రాజెక్టును



వివరించడం జరిగిందన్నారు. ఆసుపత్రులలో ఉపయోగించి ప్లాసిక్ పరికరాలు బయటపడ వేసిన తరువాత కొన్ని వందల సంవత్సరాల పాటు భూమిలోనే ఉంటాయని వాటి వల్ల పర్యావరణానికి భూగర్భజలాలకు తాగునీటికి జంతుజాలకు, మానవాళికి తీరని నష్టం జరుగుతుందన్నారు. వాటిని ఏ విధంగా భస్మీకరణం చేయవచ్చో ప్రాజెక్టులో వివరించానన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల గణిత ఉపాధ్యాయులు వెంకటరామయ్య, మురళీకృష్ణ, వేణుగోపాల్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

జగన్‌ను కలిసిన రాముడు

రాయచోటి, డిసెంబర్ 31, మనం న్యూస్:చిత్తూరు జిల్లా తంబళ్లపల్లె నియోజకవర్గంలో పాదయాత్ర చేస్తున్న ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రాయచోటి నియోజకవర్గ వైసీపీ నాయకులు మండిపల్లె రాంప్రసాద్‌రెడ్డి ఆదివారం కలిశారు. ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గంలో నెలకొని ఉన్న పలు సమస్యలను జగన్



దృష్టికి తీసుకువచ్చారు. అలాగే జగన్ చేస్తున్న పాదయాత్ర విజయవంతం కావాలని ఆయన దేవుడిని ప్రార్థించారు. నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని జగన్ ప్రార్థించినట్లు రాముడు తెలియజేశారు.

అన్ని వర్గాల బాధితులకు మొండిచెయ్యి

- **సీపీఎం మండల మూడవ మహాసభలో రాష్ట్రమిటీ సభ్యుడు నారాయణ త్రీవ విమర్ధ**

బ్రహ్మంగారిమఠం, డిసెంబర్ 31 (మనం న్యూస్):మండల పరిధిలోని పార్కులో ఏర్పాటుచేసినటువంటి సమావేశానికి రాష్ట్ర కమిటి సభ్యులు నారాయణ ముఖ్య అతిథిగా హాజరై అనంతరం ఆయన మాట్లాడుతూ బ్రహ్మంగారిమఠంలో ఈ మహాసభలు ఏర్పాటుచేసి మూడు సంవత్సరాలు అవుతున్నందని అన్నారు. మఠంలో అనేక సమస్యలు ఉన్నాయని మొదటిగా భూ సమస్యలు, ఇండ్ల సమస్యలు భూముల ఆన్‌లైన్ సమస్యలు అధికంగా ఉన్నాయని అధికారులు మాత్రం కేవలం సీట్లకే పరిమితమయ్యారని ఆయన సమావేశంలో తెలిపారు. బ్రహ్మంగారిమఠంలో ఎక్కువమంది పేదలు ఉన్నారాని , వారిలో ఇండ్లు, భూమిలేని వారు ఉన్నారని పలుమార్లు నిరుపేదలకు భూ పట్టాలు ఇచ్చి సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు పట్టా భూముల హద్దులు చూపించలేదన్నారు. అలాగే రాష్ట్రంలో పేదరికం అధికంగా ఉందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలముందు ఇచ్చిన హామీలు నీరుగారుస్తున్నారని, ఎన్నికల ముందు చంద్రబాబు ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి లాంటి హామీలు అలాగే మిగిలిపోయాయని కావున సీపీఎం కార్యకర్తలకు సమావేశంలో రాబోయే ఎన్నికలలో తమ సత్తాను చాటుతామని ఆయన తెలిపారు. ఎస్సీ,ఎస్టీ మైనార్టీలు బ్రతుకుదెరువుకోసం ఏదైనా పనులపై ఆధారపడి జీవిస్తున్నవారికి కనీసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పనిదినాలు కూడా కల్పించలేదని ముస్లిం సోదరులు రంజాన్, బక్రీదు పండుగల కోసం ఆవులను కోస్తున్నారని వారిపై కేసులు పెట్టి నానా ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు మాత్రం రైతులకు రుణాలు ఇప్పిస్తామని చెప్పిన మాటలు ఎక్కడ జరుగుతున్నాయని అలాగే రైతులు రుణాల కోసం బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నా బ్యాంక్ అధికారులు మాత్రం మాకు బడ్జెట్ రాలేదని చెబుతున్నారన్నారు. కేవలం మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తున్నారని ఆయన అన్నారు. నరేంద్రమోడి మాత్రం నల్ల ధనాన్ని బయటకు తెప్పిస్తానని హామి ఇచ్చినా





ధనికులు మాత్రం తమ వద్ద ఉన్నడబ్బులను రాత్రికిరాత్రే మార్చుకుంటున్నారని పేదలు మాత్రం తమ వద్ద ఉన్న డబ్బును మార్పిడి చేసుకోలేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కావున కడపలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ఉక్కు కర్మాగార నిర్మాణం ఆరు నెలలలో అమలు చేస్తానన్న మాట నాలుగు సంవత్సరాలు గడిచినా ఇంతవరకు స్టీల్‌ప్లాంట్ ఏర్పాటు చేయలేదని ఇప్పటికైనా కడపలో ఉక్కు కర్మాగారాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్టీల్‌ప్లాంట్ నిర్మించకపోతే తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు. ఇప్పటికీ బాబువస్తే జాబు వస్తుందని ఎంతోమంది ఎదురు చూస్తున్నారని, కానీ బాబు వచ్చాక జాబే పోయిందని ఎంతో మందినిరుద్యోగులు బాధపడుతున్నారన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలేక నష్టాల బాలో కూరుకుపోయిన రైతులు అప్పులు చేసి పంటలు పండించుకున్నా కనీసం పెట్టుబడులు కూడా రావడంలేదని ఆయన తెలిపారు. బ్రహ్మంగారిమఠంలో తెలుగుగంగ రిజర్వాయర్‌కింద ఉన్న భూములకు సాగునీరు సకాలంలో అందించడం లేదన్నారు. ప్రతి పేద రైతుకు, భూమిలేని నిరుపేదలకు భూమి, ఇంటిస్థలం ఇవ్వాలని అలాగే బ్రహ్మంగారిమఠంలో ధనికులకు మాత్రం అధికారులు కట్టబెడుతున్నారని ఆయన అన్నారు. డివిజన్ కార్యదర్శి శివకుమార్ మాట్లాడుతూ పేదలకు ఇచ్చిన పట్టాలు ఇంతవకు చూపించలేదని జనవరి 2వ తేదిన జరగబోయే జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో అధికారులను నిలదీస్తామన్నారు. సీపీఎం సీనియర్ నాయకులు బోలా శ్రీరాములు మాట్లాడుతూ సీపీఎం మండలమూడవ మహాసభలు రెండవ రోజున జరుగుతున్నాయని బ్రహ్మంగారిమఠంలో వివిధ సమస్యలపైన అందరం కలిసికట్టుగా ఉండి ప్రజలకు న్యాయం చేయాలని 2వ తేదిన జరగబోయే జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో గ్రామాలలో సీసీరోడ్లు, నిరుపేదలకు భూములకు వచ్చేలా ప్రతి ఒక్కరూ అధికారులను నిలదీసి అందరికి న్యాయం జరిగేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి గురివిడిరెడ్డి, రమణమ్మ, గుర్రయ్య, భాస్కర్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి సునీల్‌కుమార్, మేరీ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యలను త్రక్షణమే పరిష్కరించాలి

బ్రహ్మంగారిమఠం, డిసెంబర్ 31 (మనం న్యూస్):విద్యార్థులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షులు గండి సునీల్‌కుమార్ పేర్కొన్నారు. ఎస్ఎఫ్ఐ 48వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1970 డిసెంబర్ 30న ఎస్ఎఫ్ఐ ఆవిర్భవించిందని నాటినుంచి నేటి వరకు విద్యారంగ సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తూ విజయం సాధిస్తోందన్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటిని ప్రభుత్వం దృష్టికి వివిధ ఆందోళన కార్యక్రమాల రూపంలో తీసుకెళ్లి పరిష్కారానికి కృషిచేస్తోందన్నారు. అలాగే ప్రభుత్వ విద్యావ్యతిరేక విధానాలను నిరసనగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ ప్రస్తుత ప్రభుత్వం తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తోందన్నారు.అలాగే ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను, ఫీజు రీఎంబర్స్‌మెంట్‌ను తక్షణమే అందించి విద్యార్థులను ఆదుకోవాలన్నారు. విద్యారంగ సమస్యలపై ఎస్ఎఫ్ఐ ఎప్పుడూ ముందుంటుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విద్యార్థుల



సమస్యలను పరిష్కరించపోతే విద్యార్థులతో కలసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నరసింహ, సుబ్బు, సిద్దు, ఆనంద్ , తదితరులు పాల్గొన్నారు.

మా గోడు వినేదెవరు?

బ్రహ్మంగారిమఠం, డిసెంబర్ 31 (మనం న్యూస్):

మండల పరిధిలోని పాతూరు, వీరభద్రాపురం గ్రామాలకు గత కొంతకాలంగా మోటారు చెడిపోవడంతో కుళాయిలకు నీరు రాక అనేక ఇబ్బందులకు గురవుతున్నామని గ్రామస్థులు పేర్కొన్నారు. అంతేగాక గ్రామానికి ఒకే ఒక బోరింగ్ ఉందని ప్రస్తుతం అందరూ అక్కడికే వచ్చి నీళ్ల తీసుకెళ్తున్నామని, ఒక వేళ ఆ బోరింగ్ చెడిపోతే కిలో మీటర్ల దూరంనడిచి వెళ్లి పంట పొలాల వద్ద నీరు తెచ్చుకోవలసి వస్తుందని వీరభద్రాపురం గ్రామస్థులు పేర్కొంటున్నారు. మోటారు చెడిపోయి ఇంతకాలమవుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే మా గ్రామాలపై దృష్టిసారించి మోటారును రిపేరు చేయించి తమకు నీళ్లు అందేలా చూడాలని కోరుతున్నారు.

కస్టమర్లతో కిటకిటలాడిన దుకాణాలు





రాజంపేట, డిసెంబర్ 31 (మనం న్యూస్):నేడు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆదివారం సాయంత్రం పలు దుకాణాలు కస్టమర్లతో కిటకిటలాడాయి. పలుదుకాణా దారులు 2018 నూతన సంవత్సర కేక్‌ను తమ దుకాణాల ఎదుట అమ్మడంతో ఆ కేక్‌లను కొనుగోలు చేయడానికి కస్టమర్లు ఎగబడ్డారు. అంతేకాకుండా పూలబొకేలను ప్రజలు అధికంగా కొనుగోలు చేశారు. అదేవిధంగా పూలు, వస్త్రదుకాణాలు కూడా కిటకిటలాడాయి. అదేవిధంగా నిత్యావసర సరుకులను ప్రజలు అధికంగా కొనుగోలు చేయడంతో పలు చిల్లర దుకాణాలు కస్టమర్లతో కిటకిటలాడాయి.

కడప

సంఘవిద్రోహ శక్తులను కఠినంగా శిక్షించాలి



బద్వేలు, డిసెంబర్ 31 (మనం న్యూస్):రాజ మహేంద్ర వరంలో నూరానీ మస్‌జీద్ నందు నిద్రిస్తున్న మతగురువును అతిదారుణంగా హత్యచేసిన సంఘవిద్రోహ శక్తులను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ డైరెక్టర్ ఎస్.మహబూబ్‌బాష, ఆవాజ్ జిల్లా అధ్యక్షులు చాంద్‌బాషలు డిమాండ్ చేశారు. స్థానిక ఫాతిమా మసీద్ గ్రౌండ్ నందు మతపెద్దల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాజమహేంద్ర వరంలో మసీదులో నిద్రిస్తున్న మతగురువు మౌజన్ మహ్మద్‌షారూ ఖ్‌ను హత్య చేయడమే కాకుండా, ముస్లిం పవిత్ర గ్రంథమైన ఖురాన్‌ను తగుబెట్టిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుని చనిపోయిన వ్యక్తి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు జహంగీర్, నూరుల్లా, షరీఫ్, మరియు ఆవాజ్ కార్యదర్శులు ఎస్ఎ.సత్తార్, అన్వర్‌బాష, ఎస్‌కే మస్తాన్, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

పట్టణాభివృద్ధిలో పాలకవర్గం విఫలం

బద్వేలు, డిసెంబర్ 31 (మనం న్యూస్):బద్వేలు మున్సిపాలిటీని అభివృద్ధి చేయడంలో పాలకవర్గం పూర్తిగా విఫలమైందని సీపీఎం పట్టణ కార్యదర్శి పి.వి.రమణ, ఆవాజ్ జిల్లా అధ్యక్షులు చాంద్‌బాషలు పేర్కొన్నారు.స్థానిక సీపీఎం కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ మున్సిపాలిటీలోని ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు.ఈ కారణం చేతనే అధికారపార్టీ కౌన్సిలర్ రాజీనామా చేయడం అందరికి తెలిసిందేనన్నారు. ప్రజలచేత ఎన్నుకోబడిన పాలకులు ఆయా వార్డులలో ఎదుర్కొంటున్న ప్రజల సమస్యలు పరిష్కరించనపుడు ఆ పదవులు వారికెందుకని ఎద్దేవా చేశారు. మున్సిపాలిటీ ఏర్పడి దాదాపు 4 సంవత్సరాలు అవుతున్నా మున్సిపాలిటీలో ఏమాత్రం అభివృద్ధిలేదని, ప్రజలను ఇంకా ఎంతకాలం మోసగిస్తారని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా పాలకవర్గం స్పందించి 26 వార్డులలో నెలకొన్న సమస్యలను పరిష్కారించాలని లేనిపక్షంలో రాబోయే రోజులలో ప్రజానీకంతో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులుచిన్ని, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాజేంద్రలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర కేలండర్‌ను ఆవిష్కరించిన పీఠాధిపతులు



బ్రహ్మంగారిమఠం, డిసెంబర్ 31 (మనం న్యూస్):మండల పరిధిలో ఉన్నటువంటి శ్రీశ్రీశ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాము వారి మఠం నందు పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ వీరబోగ వసంత వేంకటేశ్వరస్వాముల వారు విశాలాంధ్ర కేలండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విశాలాంధ్ర దినపత్రిక చాలా సంవత్సరాలుగా నడుస్తూ ప్రజల మన్ననలు చూరగొంటోందని, అలాగే ఆ పత్రిక కేలండర్లు కూడా అందరినీ ఆకట్టునేలా మంచి ఫోటోలతో అందంగా ఉంటున్నాయని, నూతన కేలండర్ కూడా చాలా బాగుందని ఆయన ప్రశంసించారు. ఈకార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి హృదయనాథ్,విశాలాంధ్ర రిపోర్టర్ నారాయణ పాల్గొన్నారు.

కడపలోనూ జలపాత సోయగాలు

- ఊటీకి, తలకోనకు వెళ్లనక్కర్లేదు
- ఆకర్షిస్తున్న కడపలోని జలపాతాలు
- ప్రజలను అశేషంగా ఆకర్షిస్తున్న వైనం

కడప,డిసెంబర్ 24 మనం బ్యూరో న్యూస్ :ప్రజలు ఆహ్లాదం, వినోదం పొందేందుకు ఉవ్విళ్లూరుతుంటారు. నిత్యం ఇంటి పనులతో విసిగిపోయే మహిళలకు కొంత ఆట విడుపు అవసరం. ఇంట్లోనే కూర్చొని ఉంటే పలురకాల సమస్యలు ఎదురవుతాయి. అలాగే పిల్లలకు కూడా విద్యతో పాటు వినోదం, ఆహ్లాదం పొందడం ఎంతో అవసరం. నిత్యం పుస్తకాల పురుగులై ఉంటే మెదడుకు మోసం వచ్చేఅవకాశం ఉంది. నిత్యం చదువుతూనే ఉంటే బయటి ప్రపంచం తెలియక భవిష్యత్‌లో కష్టాలను ఎదుర్కొవాల్సి వస్తుంది. అలాగే ఉద్యోగస్తులు కూడా నిత్యం విధి నిర్వహణలో ఉండడం వల్ల చిరాకుగా ఉండడం సహజం. వారం రోజుల పాటుపనిచేసే వారికి ఒక్క రోజైనా ఉల్లాసంగా ఉండడం ఎంతో అవసరం. అలాగే వృద్ధులకు కూడా ఆరోగ్యం పొందడం సహజ సిద్ధంగా ఎంతో అవసరం. ఎన్ని మందులు వాడినా తగ్గని జబ్బులు, వినోదం, ఆహ్లాదం, ఉల్లాసతంతో తగ్గేందుకు అవకాశం ఉందని చెప్పడంలో సందేహం లేదు. కడపలో ప్రజలు వినోదం,ఆహ్లాదం, ఉల్లాసం పొందేందుకు ప్రస్తుతం ఎలాంటి ప్రదేశాలు లేవని చెప్పవచ్చు. శిల్పారామం ఒక్కటే జిల్లా ప్రజలకు కొంత ఆటవిడుపునిస్తోంది. త్వరలో ఏర్పడే నగర వనం కార్యక్రమంకూడా మినీ రామోజీ పిల్మ్ సిటీ తరహాలో ఏర్పాటు చేస్తుండడంతో మరింత వినోదం పొందే అవకాశం ఉంది. ఇంతే కాకుండా ప్రజలకు తెలియని ప్రాంతాలు జిల్లాలో చాలా ఉన్నాయి.అందులో ముఖ్యంగా పాలకొండలు ఎంతో ప్రాశస్త్యాన్ని కలిగి ఉన్నాయి. పాలకొండల్లో పారుతున్న జలపాతాలు ప్రజలను ఎంతో ఆకర్షిస్తున్నాయి. పాలకొండల సోయగాల మధ్య నీరుపారడం ఒకింత ప్రజలను పులకరింపజేస్తోంది. కొండల మధ్య నుంచి పడే నీరును చూస్తే ఒళ్లు ఝల్లు మంటోంది. ఆ నీటి కింద స్నానం చేస్తే ఆ ఆనందమే వేరని చెప్పవచ్చు. ఇటువంటి

ఊటీ, తలకోనల్లోనే ఉన్నాయని అందరూ భావిస్తుంటారు. కానీ కడపలోని పాలకొండలు, ఇతర ప్రాంతాల్లో సైతం జలపాతాలు ఉన్నాయనే విషయం కొందరికే తెలుసు. ప్రస్తుతంపాలకొండలకు వెళితే అక్కడ ఉన్న సోయగాలను చూడవచ్చు. ఎంతైనా ఆహ్లాదం పొందవచ్చు. కాగా పాలకొండల్లో ఉన్న శివాలయం కూడా భక్తులను ఎంతో ఆకట్టుకుంటోంది. పాలకొండల్లో ఉన్న చెట్లు ఎంతో పులకరింపజేస్తాయి. మొత్తం మీద ప్రస్తుతానికి ఆ ఆహ్లాదం, వినోదం పొందేందుకు పాలకొండల్లోని జలాశయాలు ఎంతైనా ఉపకరిస్తున్నాయని చెప్పడంలో సందేహం లేదు.











2017లో శ్రీసిటీ ప్రగతి

సత్యవేడు, డిసెంబర్ 31, మనం న్యూస్ః ప్రపంచ వాణిజ్యానికి అనువుగా ప్రత్యేక ఆర్థిక జోన్ (సెజ్), దేశీయ విపణి కోసం డొమెస్టిక్ టారిఫ్ జోన్ (డిటిజెడ్, ఫ్రీ ట్రేడ్ అండ్ వేర్‌హౌసింగ్ జోన్, ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్ ఇలా అన్నీ కలిసి ఒఏచోట ఏర్పాటు చేయబడ్డ, అత్యంత వేగంగా అభివృద్ధి సాధించిన దేశంలోని అత్యుత్తమ ఇంటిగ్రేటెడ్ బిజినెస్ సిటీగా శ్రీసిటీ పేరు సాధించింది. బహుశా ఆంధ్రరాష్ట్రంలో పలు విదేశీ కంపెనీలకు వేదికగా నిలిచిన ఏకైక పారిశ్రామిక వాడ శ్రీసిటీ మాత్రమే అని చెప్పుకోవచ్చు. 2017వ సంవత్సరంలో తమ సంస్థ పనితీరు, సాధించిన ప్రగతి గురించి శ్రీసిటీ నిర్వాహక సంచాలకులు రవీంద్ర సన్నారెడ్డి మాట్లాడుతూ, వ్యాపార, పారిశ్రామిక వర్గాల ప్రోత్సాహం, ప్రభుత్వ అండదండలు, సిబ్బంది సహకారం, దేవుని ఆశీస్సులతో శ్రీసిటీ గత సంవత్సరాలలో వలె 2017లో కూడా గణనీయమైన వృద్ధి సాధించి ప్రగతిపథంలో పయనించిందని అన్నారు. పలు పరిశ్రమల భూమిపూజలు, ప్రారంభోత్సవాలు, దేశ, విదేశీ ప్రముఖులు, ప్రభుత్వ ఉన్నతాధికారుల పర్యటన, సమావేశాలు, సదస్సులు వంటి పలు ఘటనలతో ఈ ఏడాది పూర్తిగా చాలా బిజీగా గడిచిందన్నారు. ఈఏడాది 3146.5కోట్ల పెట్టుబడులతో 19 కంపెనీలు తమ యూనిట్ల ఏర్పాటుకు శ్రీసిటీతో ఎంఓయు కుదుర్చుకుంది. ఈ సంవత్సరం శ్రీసిటీలో వున్న వివిధ పరిశ్రమల నుండి సుమారు 659 కోట్ల విలువైన ఎగుమతులు జరిగాయి. రాష్ట్ర ప్రభుత్వం అందించిన చేయూత, సహకారాన్ని గురించి రవీంద్ర సన్నారెడ్డి ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ, ఈ యేడాది జూలై 12న జెట్రో బృందం ముఖ్యమంత్రిని కలిసి శ్రీసిటీలో తమకు కావాల్సిన మరిన్ని వసతులపై ఆయన దృష్టికి తెచ్చించిదని, ఆ మేరకు వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి రెండు వారాల్లో శ్రీసిటీలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు, 2నెలల్లో నిరంతరాయ విద్యుత్ సరఫరా నిర్ణయాలపై ఆదేశాలిచ్చారన్నారు. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి ప్రక్రియలో ప్రభుత్వం చూపుతున్న చిత్తశుద్ధికి ఇదొక ఉదాహరణగా పేర్కొనవచ్చును. ఈ ఏడాది వ్యాపార అనుకూల నిర్వాహణలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన పలువురు ఉన్నతాధికారులు శ్రీసిటీని సందర్శించారు. ఇక్కడ పరిస్థితులను సమీక్షించడంతో పాటు తగు సహాయ సహకారాలు కల్పించేందుకు హామీలిచ్చారు. కేంద్ర వాణిజ్య కార్యదర్శి, అదనపు కార్యదర్శి, రాష్ట్ర పరిశ్రమల కార్యదర్శి, జిల్లా కలెక్టర్ ఇతర ఉన్నతాధికారులు పర్యటించి, ఇక్కడ యూనిట్ల ప్రతినిధులతో సమావేశమై వారితో చర్చించారు. వారికి అవసరమైన సహాయ సహకారాలందిచేందుకు హామీలిచ్చారు. శ్రీసిటీ పనితీరు, చిత్తశుద్ధి, పారిశ్రామిక ప్రగతికి ఈ ఏడాది పలు ప్రతిష్టాత్మక అవార్డులతో గుర్తింపు దక్కింది. జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రగతి కనబరిచినందుకు ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్‌కు చెందిన గ్రీన్‌సిటీ గోల్డ్ రేటింగ్ అవార్డు శ్రీసిటీకి దక్కింది. దీనితో దేశంలోని అతి కొద్ది గ్రీన్‌ఫీల్డ్ నగరాల్లో శ్రీసిటీ ఒకటిగా గుర్తింపు పొందింది. ఇదికాక, నేషనల్ సీఎస్ఆర్, లీడర్‌షిప్ కాంగ్రెస్ మరియు అవార్డ్స్ వారిచే నేషనల్ అవార్డ్ ఫర్ ఎక్స్‌లెన్స్ అవార్డు, అసోఛామ్ వారిచే వైబ్రంట్ అండ్ ఫాస్టెస్ట్ గ్రోయింగ్ ఇండస్ట్రియల్ పార్క్ ఇన్ ఇండియా అవార్డు అందుకోవడం జరిగింది. ఈ ఏడాదిలో 5 కొత్త కంపెనీలు తమప్లాంట్ల నిర్మాణాలు చేపట్టగా, 8 కంపెనీలు ఉత్పత్తి దశకు చేరుకున్నాయి. మరికొన్ని కంపెనీలు తమ ఉత్పత్తులకు పెరుగుతున్న గిరాకీల దృష్ట్యా తమ యూనిట్ల విస్తరణ చేపట్టాయి. యువతకు ఉపాధి, నైపుణ్య శిక్షణా కార్యక్రమాల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో సీమెన్స్ కార్పొరేషన్ వారిచే శ్రీసిటీలో ఫిబ్రవరి 7న స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం జరిగింది.











దక్షిణ భారతదేశంలో అత్యంత ఎత్తైన రాష్ట్రం ఏది?

1. కిందివాటిలో ట్రాపియన్ నైసర్గిక స్వరూపంగా దేన్ని అభివర్ణిస్తారు?
1) దక్కన్ పీఠభూమి
2) ఉత్తర మైదానాలు
3) పశ్చిమ కనుమలు
4) తూర్పు కనుమలు

2. హరిశ్చంద్ర కొండలు ఏ రాష్ట్రంలో ఉన్నాయి?
1) మహారాష్ట్ర 2) గుజరాత్
3) ఛత్తీస్‌గఢ్ 4) అసోం

3. కిందివాటిలో సరికాని జత ఏది?
1) అజంతా గుహలు - మహారాష్ట్ర
2) బాబుబుడాన్ కొండలు - అసోం
3) పళని కొండలు - తమిళనాడు
4) వావుల్‌మల్లె శిఖరం - కర్ణాటక

4. నీలగిరి కొండల్లో ఎత్తైన శిఖరం ఏది?
1) అనైముడి 2) ఉదకమండలం
3) దొడబెట్ట 4) కల్సూబాయ్

5. పశ్చిమ కనుమలకు సంబంధించి కిందివాటిలో సరికానిది ఏది?
1) ఇవి ఉత్తరాన తపతి నది నుంచి దక్షిణాన కన్యాకుమారి వరకు విస్తరించి ఉన్నాయి
2) తూర్పు కనుమలతో పోలిస్తే వీటి ఎత్తు తక్కువ
3) ఇవి పీఠభూమి వైపు కంటే అరేబియా సముద్రం వైపు అధికంగా వాలి ఉంటాయి
4) ఇవి సుమారు 1600 కి.మీ. పొడవు విస్తరించి ఉన్నాయి

6. జీవవైవిధ్య ప్రాంతమైన 'సైలెంట్ వ్యాలీ' ఏ రాష్ట్రంలో ఉంది?
1) కేరళ 2) కర్ణాటక
3) తమిళనాడు 4) పశ్చిమ బెంగాల్

7. దక్షిణ భారతదేశంలో అత్యంత ఎత్తైన రాష్ట్రం ఏది?
1) మహారాష్ట్ర 2) తెలంగాణ
3) గోవా 4) కర్ణాటక

8. దిల్వారా దేవాలయం ఏ పర్వతాల్లో ఉంది?
1) వింధ్య పర్వతాలు
2) సాత్పూర పర్వతాలు
3) సహ్యాద్రి పర్వతాలు
4) ఆరావళి పర్వతాలు

9. పశ్చిమ కనుమల్లో, ద్వీపకల్ప పీఠభూమిలో అతి ఎత్తైన శిఖరం ఏది?
1) గురుశిఖర్ 2) అనైముడి
3) సారమతి 4) దూప్‌గఢ్

10. అనైముడి శిఖరం ఏ రాష్ట్రంలో ఉంది?
1) కర్ణాటక 2) కేరళ
3) తమిళనాడు 4)మహారాష్ట్ర

11. పర్వతాలు, ఎత్తైన శిఖరాలకు సంబంధించి కిందివాటిలో సరికాని జత ఏది?
1) ఆరావళి పర్వతాలు - గురుశిఖర్
2) అన్నామలై కొండలు - అనైముడి
3) సాత్పూర శ్రేణులు - దూప్‌గఢ్
4) రాజమహల్ కొండలు - సారమతి

12. సాత్పూర శ్రేణులు ఏయే నదుల మధ్య విస్తరించి ఉన్నాయి?
1) నర్మద, సోన్ 2) నర్మద, తపతి
3) నర్మద, చంబల్ 4) తపతి, చంబల్

13. గ్రానరీ ఆఫ్ కేరళ అని పిలిచే కనుమ ఏది?
1) బోర్ ఘాట్ 2) థాల్ ఘాట్
3) బాల్ ఘాట్ 4) పాల్ ఘాట్

14. కొడైకెనాల్ వేసవి విడిది కేంద్రం ఏ కొండల్లో ఉంది?
1) పళని కొండలు
2) నీలగిరి కొండలు
3) అన్నామలై కొండలు
4) ఇలైమలై కొండలు

15. వింధ్య పర్వతాలు, సాత్పూరా పర్వతాల మధ్య ప్రవహించే నది ఏది?
1) తపతి 2) నర్మద
3) సోన్ 4) చంబల్

16. సాత్పూర, అంజతా పర్వతాల మధ్య ప్రవహించే నది ఏది?
1) తపతి 2) నర్మద
3) సబర్మతి 4) గోదావరి

17. మౌంట్ అబూ వేసవి విడిది కేంద్రం ఏ పర్వతాల్లో ఉంది?
1) సాత్పూర పర్వతాలు
2) వింధ్య పర్వతాలు
3) సహ్యాద్రి పర్వతాలు
4) ఆరావళి పర్వతాలు

18. రూఫ్ ఆఫ్ ది సౌత్ అని ఏ రాష్ట్రాన్ని పిలుస్తారు?
1) తెలంగాణ 2) ఆంధ్రప్రదేశ్
3) ఛత్తీస్‌గఢ్ 4) కర్ణాటక

19. భారతదేశాన్ని ఉత్తర, దక్షిణ భాగాలుగా విభజించే పర్వత శ్రేణులేవి?
1) ఆరావళి పర్వతాలు
2) పశ్చిమ కనుమలు
3) వింధ్య, సాత్పూర పర్వతాలు
4) సహ్యాద్రి పర్వతాలు

20. క్వీన్ ఆఫ్ హిల్‌స్టేషన్స్ అని దేన్ని పిలుస్తారు?
1) మౌంట్ అబూ 2) ఊటీ
3) కొడైకెనాల్ 4) పచ్‌మరి

21. పచ్‌మరి వేసవి విడిది కేంద్రం ఏ కొండల్లో ఉంది?
1) మహదేవ్ కొండలు
2) కైమోర్ శ్రేణులు
3) రాజమహల్ కొండలు
4) పళని కొండలు


22. పశ్చిమ కనుమలు, తూర్పు కనుమలు ఎక్కడ కలుసుకుంటాయి?
1) కార్డమమ్ 2) షవరాయ్
3) పళని 4) నీలగిరి

23. మైకాల్ పర్వత శ్రేణి ఎక్కడ వ్యాపించి ఉంది?
1) రాజస్థాన్ 2) తమిళనాడు
3) హరియాణా 4) ఛత్తీస్‌గఢ్

24. భారత ద్వీపకల్పంలో సహ్యాద్రి పర్వత శ్రేణి అని పిలిచే పర్వత శ్రేణి ఏది?
1) పశ్చిమ కనుమలు
2) నీలగిరి పర్వతాలు
3) తూర్పు కనుమలు
4) సాత్పూర పర్వతాలు

25. షవరాయ్ పర్వతాలు ఏ రాష్ట్రంలో విస్తరించి ఉన్నాయి?
1) కేరళ 2) కర్ణాటక
3) తమిళనాడు 4) గుజరాత్

26. హిమాలయ పర్వత వ్యవస్థ ఏ యుగానికి చెందింది?
1) పూర్వ కేంబ్రియన్



కాంపిటీటివ్ ఎగ్జామ్స్
జాగ్రఫీ

2) పేలియోజోయిక్
3) మీసోజోయిక్ 4) టెర్షియరీ

27. ఉత్కళ మైదానంలో ఉన్న ప్రముఖ డెల్టా ఏది?
1) పెన్నా 2) కావేరి
3) మహానది 4) గంగానది

28. జతపరచండి

తీరం	రాష్ట్రం
i. సర్కార్ తీరం	a. పశ్చిమ బెంగాల్
ii. వంగ తీరం	b. ఒడిశా
iii. కోరమాండల్ తీరం	c. ఆంధ్రప్రదేశ్
iv. ఉత్కళ తీరం	d. తమిళనాడు

1) i-b, ii-c, iii-d, iv-a
2) i-c, ii-b, iii-d, iv-a
3) i-c, ii-a, iii-b, iv-d
4) i-c, ii-a, iii-d, iv-b

29. దివైర్, దేసూరి, పిప్లిఘాట్ తదితర కనుమలు ఏ పర్వత శ్రేణుల్లో ఉన్నాయి?
1) పశ్చిమ కనుమలు
2) తూర్పు కనుమలు
3) ఆరావళి పర్వతాలు
4) వింధ్య, సాత్పూర పర్వతాలు

30. థాల్ ఘాట్, బోర్ ఘాట్, పాల్ ఘాట్ తదితర కనుమలు ఏ పర్వతాల్లో ఉన్నాయి?
1) వింధ్య పర్వతాలు
2) సాత్పూర శ్రేణులు
3) పశ్చిమ కనుమలు
4) తూర్పు కనుమలు

31. కల్సూబాయ్ శిఖరం ఏ రాష్ట్రంలో ఉంది?
1) మహారాష్ట్ర 2) కేరళ
3) కర్ణాటక 4) తమిళనాడు

32. కేరళలో నీలగిరి కొండల తర్వాత విస్తరించి ఉన్న పశ్చిమ కనుమలను ఏమంటారు?
1) బాబు బుడాన్ కొండలు
2) ఇలైమలై పర్వతాలు
3) పంచమలై కొండలు
4) కైమూర్ పర్వత శ్రేణి

33. కిందివాటిలో అతిపురాతన ముడుత పర్వతాలేవి?
1) హిమాలయాలు
2) ఆరావళి పర్వతాలు
3) పశ్చిమ కనుమలు
4) వింధ్య పర్వతాలు

34. గౌరీశంకర్ శిఖరం ఏ పర్వతాల్లో ఉంది?
1) హిమాలయాలు
2) సహ్యాద్రి పర్వతాలు
3) తూర్పు కనుమలు
4) సాత్పూర పర్వతాలు

35. భారతదేశంలోనే ఎత్తైన జోగ్/జెరసొప్పా జలపాతం ఏ నదిపై ఉంది?
1) కావేరి నది 2) శివ సముద్రం
3) జోగ్ నది 4) శరావతి

36. తూర్పు కనుమలు ఏ శిలలతో ఏర్పడ్డాయి?
1) బసాల్ట్, నీస్ 2) గ్రానైట్, బసాల్ట్
3) ఖొండాలైట్, షిస్ట్
4) ఖొండాలైట్, చార్నోకైట్

37. కిందివాటిలో సరికాని జత ఏది?
1) మెరీనా బీచ్ - తమిళనాడు
2) కోవలం బీచ్ - కేరళ
3) మైపాడు బీచ్ - ఆంధ్రప్రదేశ్
4) గంగాసాగర్ బీచ్ - గుజరాత్

38. కిందివాటిలో తమిళనాడుకు చెందని కొండలేవి?
1) జవ్వాది కొండలు
2) మైకాల్ పర్వతాలు
3) గొండుమలై కొండలు
4) పంచమలై కొండలు

39. కేరళలోని తీరాన్ని ఏమంటారు?
1) కెనరా తీరం 2) కొంకణ్ తీరం
3) మలబార్ తీరం 4) చోళ తీరం

40. అష్టముడి, వెంబనాడ్ సరస్సులు ఏ తీరంలో ఉన్నాయి?
1) కోరమండల్ 2) కొంకణ్
3) మలబార్ 4) వంగ

41. ఆటుపోటులకు ప్రసిద్ధి చెందిన మైదానం?
1) ఉత్కళ మైదానం
2) గుజరాత్ మైదానం
3) కొంకణ్ మైదానం
4) కేరళ మైదానం

42. మహారాష్ట్రలోని తీర మైదానాన్ని ఏమని పిలుస్తారు?
1) మలబార్ మైదానం
2) వంగ మైదానం
3) కొంకణ్ మైదానం
4) రాణ్ ఆఫ్ కచ్ మైదానం

43. లాగూన్‌లు, కాయల్స్‌కు ప్రసిద్ధి చెందిన తీరం ఏది?
1) మలబార్ తీరం 2) ఉత్కళ తీరం
3) కొంకణ్ తీరం 4) వంగ తీరం

44. దక్కన్ పీఠభూమికి, కొంకణ్ మైదానానికి మధ్య ఉన్న ముఖ్యమైన దారులేవి?
1) థాల్‌ఘాట్, పాల్‌ఘాట్
2) పాల్‌ఘాట్, సెన్‌కోట్టై ఖాళీ ప్రదేశం
3) పాల్‌ఘాట్, బోర్‌ఘాట్
4) బోర్‌ఘాట్, థాల్‌ఘాట్

45. మహారాష్ట్రలో అతి ఎత్తైన గిరి విహార స్థలం ఏది?
1) పంచ్‌గని 2) మహాబలేశ్వర్
3) మతేరాన్ 4) చికల్‌దానా

46. మలబార్ తీరంలోని వెనుక జలాలను ఏమని పిలుస్తారు?
1) కోర్స్ 2) థరియన్
3) కాయల్స్ 4) కోస్

47. కళింగ తీరమైదానం ఏ రాష్ట్రంలో విస్తరించి ఉంది?
1) పశ్చిమ బెంగాల్ 2) ఆంధ్రప్రదేశ్
3) ఒడిశా 4) కర్ణాటక

48. కిందివాటిలో తూర్పు కనుమలకు చెందని కొండలేవి?
1) పంచమలై కొండలు
2) షెవరాయ్ కొండలు
3) పాలకొండలు 4) పళని కొండలు

49. నిమజ్జిత తీరం అని దేన్ని పిలుస్తారు?
1) రాణ్ ఆఫ్ కచ్ తీరం
2) కోరమండల్ తీరం
3) మలబార్ తీరం 4) కొంకణ్ తీరం

50. బసాల్ట్ నేలలకు ప్రసిద్ధి చెందిన తీర మైదానం ఏది?
1) కొంకణ్ మైదానం
2) కెనరా మైదానం
3) మలబార్ మైదానం
4) వంగ మైదానం

51. యాలకుల కొండలు ఏ రాష్ట్రంలో విస్తరించి ఉన్నాయి?
1) కర్ణాటక 2) గోవా
3) కేరళ 4) మహారాష్ట్ర

52. పశ్చిమ కనుమలు.. నీలగిరి కొండలను ఏ ప్రాంతంలో కలుస్తాయి?
1) గూడూరు 2) గుడలూరు
3) కొడైకెనాల్ 4) కన్యాకుమారి

సమాధానాలు

1) 3;	2) 1;	3) 2;	4) 3;
5) 2;	6) 1;	7) 4;	8) 4;
9) 2;	10) 2;	11) 4;	12) 2;
13) 4;	14) 1;	15) 2;	16) 1;
17) 4;	18) 4;	19) 3;	20) 2;
21) 1;	22) 4;	23) 4;	24) 1;
25) 3;	26) 4;	27) 3;	28) 4;
29) 3;	30) 3;	31) 1;	32) 2;
33) 2;	34) 1;	35) 4;	36) 4;
37) 4;	38) 2;	39) 3;	40) 3;
41) 2;	42) 3;	43) 1;	44) 4;
45) 2;	46) 3;	47) 3;	48) 4;
49) 3;	50) 1;	51) 3;	52) 2.

ప్రవేశాలు
బిట్‌శాట్ - 2018

దేశంలోనే ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థ.. బిట్స్ పిలానీ 2018లో వివిధ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే బిట్‌శాట్-2018కి ప్రకటన విడుదల చేసింది.

- కోర్సులు: బీఈ (కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్, కెమికల్ ఇంజనీరింగ్, బయోటెక్నాలజీ.
- అర్హత: 60 శాతం అగ్రిగేట్ మార్కులతో ఇంటర్మీడియెట్ ఎంపీసీ/10+2 ఉత్తీర్ణత. మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీల్లో ప్రతి సబ్జెక్టులో 50 శాతం మార్కులు రావాలి.
- దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- దరఖాస్తు రుసుం: రూ.2750 (మహిళలకు రూ.2250)
- ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ: మార్చి 13, 2018
- వెబ్‌సైట్: www.bitsadmission.com

ప్రపంచంలో అత్యంత ఖరీదైన నగరం ఏది?

1. **2017 జూలై 13న చైనాకు చెందిన మానవ హక్కుల కార్యకర్త లియు జియవోబో మరణించారు. ఆయనకు నోబెల్ శాంతి బహుమతి ఏ సంవత్సరంలో లభించింది?**
1) 2008 2) 2009
3) 2010 4) 2011
2. **2017 జూలైలో 18వ ఇంటర్నేషనల్ ఇండియన్ ఫిల్మ్ అకాడమీ (ఐఫా) అవార్డుల ఉత్సవాన్ని ఏ నగరంలో నిర్వహించారు?**
1) మాడ్రిడ్ 2) న్యూయార్క్
3) టోరాంటో 4) దుబాయ్
3. **2017 జూలై 15న ప్రతిష్ఠాత్మక వింబుల్డన్ మహిళల సింగిల్స్ టెన్నిస్ టైటిల్‌ను కైవసం చేసుకున్న క్రీడాకారిణి ఎవరు?**
1) వీనస్ విలియమ్స్
2) ఏంజెలిక్ కెర్బర్
3) గార్బిన్ ముగురుజా
4) కరోలిన్ వోజ్నియాకి
4. **2017 మార్చిలో 'సెంటర్స్ ఫర్ మెడికేర్ అండ్ మెడికెయిడ్ సర్వీసెస్'కు సారధిగా నియమితురాలైన భారతీయ అమెరికన్ ఎవరు?**
1) అంజలి త్రిపాఠి 2) టీనా షా
3) ప్రమీలా జయపాల్ 4) సీమా వర్మ
5. **ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని ఏ తేదీన నిర్వహిస్తారు?**
1) మార్చి 12 2) మార్చి 15
3) ఏప్రిల్ 12 4) ఏప్రిల్ 15
6. **గొల్లపూడి శ్రీనివాస్ జాతీయ అవార్డు (2016)కు ఏ దర్శకుడిని ఎంపిక చేశారు?**
1) రామ్ మధ్వానీ 2) రామ్‌రెడ్డి
3) హేమంత్‌రావు
4) రాజేంద్రసింగ్ బాబు
7. **2017 మార్చిలో అమెరికాలో ప్రతిష్ఠాత్మక 'రీజెనెరాన్ సైన్స్ టాలెంట్ సెర్చ్' పోటీలో మొదటి స్థానంలో నిలిచిన భారతీయ అమెరికన్ టీనేజర్ ఎవరు?**
1) ఇంద్రాణి దాస్ 2) అర్జున్ రమణి
3) అర్చనా వర్మ 4) వృందా మదన్
8. **కిందివాటిలో ప్రస్తుతం ఏ దేశానికి మహిళా ప్రధానమంత్రి లేరు?**
1) నార్వే 2) బంగ్లాదేశ్
3) యునైటెడ్ కింగ్‌డమ్
4) నెదర్లాండ్స్
9. **బ్రిటన్‌కు చెందిన 'టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ (టీహెచ్‌ఈ)' 2017కు ప్రకటించిన ఉత్తమ యూనివర్సిటీల ర్యాంకింగ్స్‌లో 8వ ర్యాంక్ సాధించిన భారత విద్యా సంస్థ ఏది?**
1) భారతీయార్ యూనివర్సిటీ - కోయంబత్తూర్
2) ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్, బెంగళూరు
3) జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ, న్యూఢిల్లీ
4) విశ్వభారతి యూనివర్సిటీ - కోల్‌కతా
10. **ప్రపంచ మూత్రపిండాల దినోత్సవాన్ని (వరల్డ్ కిడ్నీ డే) ఏ రోజున నిర్వహిస్తారు?**
1) జనవరి రెండో గురువారం
2) ఫిబ్రవరి రెండో గురువారం
3) మార్చి రెండో గురువారం
4) ఏప్రిల్ రెండో గురువారం
11. **ఆర్‌బీఐ డిప్యూటీ గవర్నర్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?**
1) సుభాష్ గార్గ్ 2) శక్తికాంత దాస్
3) మైకేల్ పాత్రా 4) బి.పి.కనుంగో
12. **భారత ప్రభుత్వం.. బ్రిటిష్ విధానానికి అనుగుణంగా ఏప్రిల్ - మార్చి ఆర్థిక సంవత్సరాన్ని ఎప్పుడు ఆమోదించింది?**
1) 1857 2) 1867
3) 1877 4) 1887
13. **కోర్టు ధిక్కార కేసులో జస్టిస్ సీఎస్ కర్ణన్‌కు సుప్రీంకోర్టు అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. ఆయన ఏ హైకోర్టుకు న్యాయమూర్తిగా వ్యవహరిస్తున్నారు?**
1) ఢిల్లీ హైకోర్టు 2) కలకత్తా హైకోర్టు
3) పాట్నా హైకోర్టు
4) గుజరాత్ హైకోర్టు
14. **ఏప్రిల్ - మార్చి ఆర్థిక సంవత్సర విధానానికి స్వస్తి పలికి, జనవరి - డిసెంబర్ ఆర్థిక సంవత్సరానికి మారాలని సూచించిన ఆర్థిక వ్యవహారాల స్థాయి సంఘానికి నేతృత్వం వహించిందెవరు?**
1) మల్లికార్జున్ ఖర్గే 2) పి.చిదంబరం
3) సచిన్ పైలట్ 4) వీరప్ప మొయిలీ
15. **న్యూయార్క్‌లో ఇటీవల నిర్వహించిన వేలంలో ప్రఖ్యాత భారతీయ చిత్రకారుడు రాజా రవివర్మ వేసిన ఏ చిత్రం రూ.11 కోట్లకు అమ్ముడుపోయింది?**
1) శకుంతల 2) అహల్య
3) దమయంతి 4) సరస్వతి



కాంపిటీటివ్ ఎగ్జామ్స్
కరెంట్ అఫైర్స్

16. **మార్టిన్ లండ్‌స్టెడ్ ఏ కంపెనీకి ప్రెసిడెంట్, సీఈవోగా ఉన్నారు?**
1) ఫోర్డ్ 2) వోల్వో
3) జనరల్ మోటార్స్ 4) టయోటా
17. **ఎకనమిస్ట్ ఇంటెలిజెన్స్ యూనిట్ (ఈఐయూ) నివేదిక ప్రకారం ప్రపంచంలో నివాసయోగ్యమైన అత్యంత చౌక నగరం?**
1) ఆల్మటి, కజకిస్థాన్
2) లాగోస్, నైజీరియా
3) కరాచీ, పాకిస్థాన్
4) బుకారెస్ట్, రుమేనియా
18 **ఎకనమిస్ట్ ఇంటెలిజెన్స్ యూనిట్ సర్వే ప్రకారం భారత్‌లో అత్యంత చౌక అయిన నగరం ఏది?**
1) చెన్నై 2) ముంబై
3) బెంగళూరు 4) న్యూఢిల్లీ
19. **ప్రపంచంలో అత్యంత ఖరీదైన నగరం ఏది?**
1) హాంగ్‌కాంగ్ 2) సింగపూర్
3) జ్యూరిచ్ 4) కోపెన్‌హాగెన్
20. **భారత్‌లో పర్యటించిన షౌకతాలీ సోధున్ ఏ దేశానికి ఉప ప్రధానమంత్రి**
1) అజర్‌బైజాన్ 2) మాల్దీవులు
3) ఆర్మీనియా 4) మారిషస్
21. **ప్రముఖ బహుళజాతి ఉత్పత్తి సంస్థ వోల్వో ఏ దేశానికి చెందింది?**
1) స్వీడన్ 2) నార్వే
3) నెదర్లాండ్స్ 4) జర్మనీ
22. **కె.సి.కె అంతర్జాతీయ అవార్డులను ఏ రంగంలో విశిష్ట కృషి చేసినవారికి ప్రదానం చేస్తారు?**
1) చలనచిత్ర రంగం 2) పత్రికా రంగం
3) సామాజిక సేవ 4) ప్రజా సేవ
23. **ఫోర్బ్స్ 'ప్రపంచ బిలియనీర్లు - 2017' జాబితాలో ముకేశ్ అంబానీకి ఏ స్థానం లభించింది?**
1) 31 2) 41 3) 33 4) 43
24. **ఫోర్బ్స్ బిలియనీర్ల జాబితాలో రెండో స్థానాన్ని పొందిన వారెన్ బఫెట్ ఏ సంస్థకు అధిపతి?**
1) అమెజాన్ 2) ఒరాకిల్
3) వెరైజాన్ 4) బెర్క్‌షైర్ హతవే
25. **ఫార్చ్యూన్ 'ప్రపంచంలోని 50 మంది గొప్ప నాయకుల' జాబితాలో 26వ స్థానం దక్కించుకున్న భారతీయ మహిళ ఎవరు? (ఈ జాబితాను 2017, మార్చిలో విడుదల చేశారు)**
1) కిరణ్ మజుందార్ షా
2) చందా కొశ్చర్
3) సావిత్రి జిందాల్
4) అరుంధతీ భట్టాచార్య
26. **ఫార్చ్యూన్ ప్రపంచంలోని 50 మంది గొప్ప నాయకుల జాబితాలో అగ్రస్థానం ఎవరికి లభించింది?**
1) థియో ఎప్‌స్టిన్ 2) జాక్ మా
3) పోప్ ఫ్రాన్సిస్ 4) మెలిందా గేట్స్
27. **ఇంటర్నెట్ సంస్థ టికోనా నెట్‌వర్క్స్‌కు చెందిన 4జీ వ్యాపారాన్ని రూ.1600 కోట్లకు కొనుగోలు చేసిన సంస్థ ఏది?**
1) వొడాఫోన్ 2) ఎయిర్‌టెల్
3) రిలయన్స్ జియో 4) బీఎస్‌ఎన్‌ఎల్
28. **'స్టేట్ ఆఫ్ ది ఇయర్' పురస్కారాన్ని ప్రముఖ టీవీ చానల్ 'సీఎన్‌బీసీ టీవీ18' ఏ రాష్ట్రానికి ప్రదానం చేసింది?**
1) మహారాష్ట్ర 2) తెలంగాణ
3) గుజరాత్ 4) ఆంధ్రప్రదేశ్
29. **2017 మార్చి 28, 29 తేదీల్లో జీ-20 ఫ్రేమ్‌వర్క్ వర్కింగ్ గ్రూప్ (ఎఫ్‌డబ్ల్యూజీ) సమావేశాలకు ఆతిథ్యమిచ్చిన నగరం ఏది?**
1) పనాజీ 2) న్యూఢిల్లీ
3) వారణాసి 4) భోపాల్
30. **2017 మార్చిలో అమెరికాకు చెందిన ఫైనాన్షియల్ మ్యాగజైన్ 'బ్యారన్స్', వరల్డ్ 30 బెస్ట్ సీఈవోల జాబితాను విడుదల చేసింది. దీనిలో చోటు దక్కించుకున్న హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఎండీ ఎవరు?**
1) దీపక్ పరేఖ్ 2) రానా కపూర్
3) ఆదిత్య పూరి 4) దీపక్ మిశ్రా
31. **భారత క్రికెట్ జట్టు బోర్డర్ - గవాస్కర్ ట్రోఫీని ఏ దేశాన్ని ఓడించి కైవసం చేసుకుంది?**
1) వెస్టిండీస్ 2) ఇంగ్లండ్
3) న్యూజిలాండ్ 4) ఆస్ట్రేలియా

సమాధానాలు

1) 3; 2) 2; 3) 3; 4) 4;
5) 2; 6) 3; 7) 1; 8) 4;
9) 2; 10) 3; 11) 4; 12) 2;
13) 2; 14) 4; 15) 3; 16) 2;
17) 1; 18) 3; 19) 2; 20) 4;
21) 1; 22) 2; 23) 3; 24) 4;
25) 4; 26) 1; 27) 2; 28) 4;
29) 3; 30) 3; 31) 4

జీ-20

ప్రపంచంలోని 20 అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల కూటమే జీ-20 లేదా గ్రూప్ ఆఫ్ ట్వంటీ 20. ఇది 1999లో ఆర్థిక మంత్రులు, కేంద్ర బ్యాంకుల గవర్నర్ల సమావేశంగా ఏర్పడింది. అయితే 2008లో ఏర్పడిన ఆర్థిక మాంద్యం తర్వాత ఇది దేశాధినేతల శిఖరాగ్ర సదస్సుగా రూపాంతరం చెందింది. ఈ వేదికలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థలోని ముఖ్యమైన అంశాలను చర్చిస్తారు. జీ-20లో అర్జెంటీనా, ఆస్ట్రేలియా, బ్రెజిల్, కెనడా, చైనా, ఫ్రాన్స్, జర్మనీ, భారత్, ఇండోనేషియా, ఇటలీ, జపాన్, మెక్సికో, రష్యా, సౌదీ అరేబియా, దక్షిణ కొరియా, దక్షిణాఫ్రికా, టర్కీ, యునైటెడ్ కింగ్‌డమ్, యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా దేశాలతోపాటు యూరోపియన్ యూనియన్ (ఈయూ) సంస్థకు కూడా సభ్యత్వం ఉంది. జీ-20 దేశాలు.. ప్రపంచంలో మూడింట రెండింతల జనాభా కలిగి ఉన్నాయి. ప్రపంచ జీడీపీలో 85 శాతం, ప్రపంచ వాణిజ్యంలో 80 శాతం వాటా కలిగి ఉన్నాయి. జీ-20 తొలి శిఖరాగ్ర సదస్సును 2008 నవంబర్‌లో అమెరికా రాజధాని వాషింగ్టన్ డి.సి.లో నిర్వహించారు.

12వ జీ-20 సదస్సు

12వ జీ-20 శిఖరాగ్ర సదస్సును 2017 జూలై 7, 8 తేదీల్లో జర్మనీలోని హాంబర్గ్ నగరంలో నిర్వహించారు.



ఈ సదస్సుకు సౌదీ అరేబియా రాజు సల్మాన్ మినహా మిగతా సభ్యదేశాల దేశాధినేతలు లేదా ప్రభుత్వ నేతల హాజరయ్యారు. సౌదీ అరేబియా తరపున ఆ దేశ మంత్రి ఇబ్రహీం అబ్దుల్ అజీజ్ అల్ - అసఫ్ పాల్గొన్నారు. సభ్యదేశాల నాయకులతోపాటు గినియా, నెదర్లాండ్స్, నార్వే, సెనెగల్, సింగపూర్, స్పెయిన్, స్విట్జర్లాండ్, వియత్నాం దేశాల నేతలు కూడా అతిథులుగా పాల్గొన్నారు. పలు అంతర్జాతీయ సంస్థల అధిపతులు కూడా హాంబర్గ్ సదస్సులో పాల్గొనడం విశేషం. వీరిలో ఐక్యరాజ్యసమితి, ప్రపంచ బ్యాంక్, అంతర్జాతీయ ద్రవ్యనిధి, ఆహార వ్యవసాయ సంస్థ, అంతర్జాతీయ కార్మిక సంస్థ, ప్రపంచ వాణిజ్య సంస్థ, ప్రపంచ ఆరోగ్య సంస్థ, ఆర్గనైజేషన్ ఫర్ ఎకనమిక్ కోఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్ సంస్థల అధిపతులున్నారు.
హాంబర్గ్ సదస్సులో నేతలు ప్రధానంగా ఉగ్రవాదంపై చర్చించారు. ఉగ్రవాద స్థావరాలను సమూలంగా నిర్మించాలని, వాటికి నిధులు, ఆయుధాల సరఫరాను కట్టడి చేయాలని పిలుపునిచ్చారు. ఉగ్రవాదానికి సంబంధించిన సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోవాలని, నిఘా వర్గాల మధ్య సమన్వయాన్ని పెంపొందించుకోవాలని ఒక సంయుక్త ప్రకటనను విడుదల చేశారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి ఉగ్రవాదంపై తన గళాన్ని వినిపించారు. ఉగ్రవాదులను ప్రోత్సహిస్తున్న దేశాలపై గట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. ఉగ్రవాద నిర్మూలన కోసం మోదీ 11 అంశాల కార్యాచరణ అజెండాను సదస్సులో ప్రతిపాదించారు.
ఉగ్రవాద వ్యతిరేక పోరాటంతోపాటు వాతావరణ మార్పులు, ప్రపంచ వాణిజ్యం, వలసల సమస్య, పెట్టుబడులు తదితర కీలకాంశాలపై సభ్యదేశాల నేతలు చర్చించారు. వాతావరణమార్పులు తప్ప మిగిలిన కీలకాంశాలపై సభ్యదేశాలు ఏకాభిప్రాయాన్ని సాధించగలిగాయి. వాతావరణ మార్పులపై కుదిరిన పారిస్ ఒప్పందాన్ని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వ్యతిరేకిస్తున్నారు. హాంబర్గ్ జీ-20 సదస్సు సందర్భంగా ఐదు బ్రిక్స్ దేశాధినేతల అనధికార సమావేశం కూడా జరిగింది. ఈ సందర్భంగానే ప్రధాని మోదీ.. చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌ను కలుసుకున్నారు. సదస్సుకు హాజరైన వివిధ దేశాధినేతలతో విడివిడిగా ద్వైపాక్షిక చర్చలు కూడా జరిపారు.

జీ-20 సదస్సులు

సంవత్సరం	ఆతిథ్య నగరం	దేశం
2008 నవంబర్	వాషింగ్టన్ డిసి	అమెరికా
2009 ఏప్రిల్	లండన్	యూకే
2009 సెప్టెంబర్	పిట్స్‌బర్గ్	అమెరికా
2010 జూన్	టోరంటో	కెనడా
2010 నవంబర్	సియోల్	దక్షిణ కొరియా
2011 నవంబర్	కేన్స్	ఫ్రాన్స్
2012 జూన్	లాస్‌కబోస్	మెక్సికో
2013 సెప్టెంబర్	సెయింట్‌పీటర్స్‌బర్గ్	రష్యా
2014 నవంబర్	బ్రిస్బేన్	ఆస్ట్రేలియా
2015 నవంబర్	అంతాల్యా	టర్కీ
2016 సెప్టెంబర్	హాంగ్‌జూ	చైనా
2017 జూలై	హాంబర్గ్	జర్మనీ

13వ జీ-20 శిఖరాగ్ర సదస్సును 2018లో అర్జెంటీనా రాజధాని బ్యూనస్ ఎయిర్స్‌లో నిర్వహించనున్నారు.

కడప

పరిహారం తక్షణమే ప్రకటించాలి

చిన్నమండెం, డిసెంబర్ 31, మనం న్యూస్:చిన్నమండెం మండలంలోని శ్రీనివాసపురం వద్ద నిర్మించిన శ్రీనివాసపురం రిజర్వాయర్ నిర్వాసితులకు ప్రభుత్వం ఇవ్వాల్సిన ఇళ్ల నిర్మాణ పరిహారాన్ని తక్షణమే ఇవ్వాలని వడ్డెర విద్యావంతుల వేదిక కోకన్వీనర్ జీవానందం డిమాండ్ చేశారు. ఆదివారం శ్రీనివాసపురం రిజర్వాయర్ ముంపు బాధితులతో కలిసి వడ్డెర విద్యావంతుల వేదిక రిజర్వాయర్ మధ్యలో ధర్నా కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ సందర్భంగా జీవానందం మాట్లాడుతూ శ్రీనిఆవసపురం రిజర్వాయర్‌లో కొత్తవట్టంవాండ్లపల్లెలోని 50 కుటుంబాలకు రూ.3 కోట్లు, బండకాడ కురవపల్లెకు చెందిన వంద కుటుంబాలకు రూ.6 కోట్ల ఇండ్ల నిర్మాణ పరిహారం మరియు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాల్సి ఉందన్నారు. ప్రాజెక్టు కిందనే ఉన్న 60 కుటుంబాలు ఉన్న పాతవట్టంవాండ్లపల్లెలో కేవలం 6 కుటుంబాలకుఏ ఇండ్ల నిర్మాణ పరిహారం ఇచ్చి మిగిలిన కుటుంబాలకు ఐదు సంవత్సరాలు దాటిపోయిన ఇంత వరకు పరిహారం ఇవ్వలేదని ఆవేదన వ్యకతం చేశారు. రిజర్వాయర్ నిర్మానంతో పాతవట్టంవాండ్లపల్లెలోని 60 కుటుంబాల నివాసాలు పనికిరాకుండా పోయినప్పటికీ ప్రభుత్వం వారిని ముంపువాసుల కింద కూడా పరిగణంచకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. కొత్త జీవో ప్రకారం నిర్వాసితులకు ప్రతి కుటుంబానికి రూ.6 లక్షల ప్రకారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం మండల అధ్యక్షుడు రెడ్డయ్య మాట్లాడుతూ రిజర్వాయర్ 2011లో నిర్మాణం మొదలైనప్పటి నుండి స్థానికంగా ఉన్న పాతవట్టంవాండ్లపల్లె, కొత్తవట్టంవాండ్లపల్లె, బండకింద కురవపల్లె వాసులు వారి ఆస్తులు, ఇండ్లు త్యాగం చేసినప్పటికీ ప్రభుత్వం వారికి సరైన సౌకర్యాలు కల్పించడంలో విఫలమైందన్నారు. ప్రభుత్వం తక్షణం స్పందించని పక్షంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యావంతుల వేదిక నాయకులు శ్రీనివాసులు, వెంకటరమణ, శ్రీనివాసులు, రమేష్, లక్ష్మయ్య, శ్రీరాములు, వెంకటరమణ, క్రిష్ణయ్య, శ్రీరాములు, అమరనాథరెడ్డి, నిర్వాసితులు తదితరులు పాల్గొన్నారు.



విద్యారంగ సమస్యలపై రాజీలేని పోరాటం :ఎస్ఎఫ్ఐ

రైల్వేకోడూరు, డిసెంబర్ 31 (మనం న్యూస్) :విద్యారంగ సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు పెనుబడి సందీప్‌కుమార్ అన్నారు. ఈ సందర్భంగా సందీప్ మాటాడుతూ 1970 సంవత్సరంలో డిసెంబరు 30న కేరళ రాష్ట్రంలో స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజమ్ అనే నినాదానంతో ఆవిర్భావించి నిరంతరం విద్యార్థుల సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తుందన్నారు. స్వాతంత్ర్య సమరయోధులు భగత్‌సింగ్, రాజుగురు, సుకదేవ్‌ల వంటి మహోన్నత వ్యక్తులను స్ఫూర్తిగా తీసుకొని ఎస్ఎఫ్ఐ ముందుకు పోతుందన్నారు. ఎస్ఎఫ్ఐ పోరాట ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం టెట్ పరీక్షలను పొడిగించిందన్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పోలక బాబు, డైరెక్టర్ శ్రీనివాసరాజు, ప్రధానోపాధ్యాయులు రహమతుల్లా, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు పి.శివ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆరు మందికి జైలు శిక్ష

రైల్వేకోడూరు, డిసెంబర్ 31 (మనం న్యూస్):మద్యం తాగి వాహనాలు నడిపిన కేసులకు సంబంధించి ఆరు మందికి జరిమాన 4 నుంచి 6 వేలు వరకు విధించారని సిఐ సాయినాథ్ తెలిపారు. స్థానిక సివిల్ జడ్జి కోర్టు నందు జడ్జి ప్రసూన లోక్ అదాలత్ నిర్వహించారని ఈ లోక్ అదాలత్‌లో మద్యం సేవించి డ్రైవింగ్ చేసిన కేసులకు సంబంధించి ఆరు మందికి జరిమానతో పాటు మూడు రోజులు జైలు శిక్ష కూడా విధించారని ఆయన తెలిపారు. శిక్ష విధించినవారిలో మాధవరంపోడుకు చెందిన ఈశ్వర్‌రాజు, కోడూరు దర్బాపురానికి చెందిన బాలసుబ్రమణ్యం, కొత్త కృష్ణానగర్‌కు చెందిన జి.రమేష్, ఓబులవారిపల్లె మండలం కొత్త మంగంపేటకు చెందిన కత్తి శాంతయ్య, అదే మండలం సిరిగిరి రాచపల్లెకు చెందిన మజీరాజు, చిట్వేలి మండలం నాగవరం వడ్డిపల్లెకు చెందిన కె.వెంకటసుబ్బయ్యలకు జరిమానతో పాటు జైలు శిక్షణ జడ్జి విధించారని సిఐ తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

జనవరి 9న ఎంపిడివో కార్యాలయం వద్ద ధర్నా

రైల్వేకోడూరు, డిసెంబర్ 31 (మనం న్యూస్) :ప్రభుత్వం సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని ఎన్‌జిఓ సంఘం జిల్లా అధ్యక్షులు శివారెడ్డి అన్నారు. స్థానిక ఎన్‌జిఓ హోంలో పెన్షన్ సాధన సమితి ఆధ్వర్యంలో ఎన్‌జిఓలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని అన్నారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని జనవరి 9న ఎంపిడిఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. 2004 నుంచి అమలవుతున్న పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఆయన అన్నారు. స్థానిక ఎన్‌జిఓ సంఘం అధ్యక్షులు పి.ఓబులేసు ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌జిఓ సంఘం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, కోడూరు తాలూకా కార్యదర్శి చంద్రమౌళిరాజు, కోశాధికారి రామాంజనేయులు, ఉదయ్‌శంకర్‌రెడ్డి, శ్రీనివాసరాజు, సుధాకర్, లక్ష్మీకాంతమ్మ, సిఐటియు నాయకులు సిహెచ్ చంద్రశేఖర్‌లు పా ల్గొన్నారు.

ఉమ్రా యాత్ర పవిత్రం



రాయచోటి, డిసెంబర్ 31, మనం న్యూస్:ఉమ్రా యాత్ర పవిత్రమైనదని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ట్రంకురోడ్డుకు చెందిన గౌస్‌మొహిద్దీన్ ఉమ్రా యాత్రకు బయలుదేరుతున్న సందర్భంగా ఆయనను ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి కలిసి పవిత్ర ఉమ్రా యాత్ర విజయవంతంగా ముగించుకొని రావాలని ఆకాంక్షించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మైనార్టీ నాయకులు, మాజీ కోఆప్షన్ సభ్యుడు జాఫర్ అలీఖాన్, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ అఫ్జల్‌అలీఖాన్, నాయకులు జనతా బషీర్, రహంతుల్లా, ఆరీఫ్, ఇలియాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఆంగ్లేయుల ఆచారాలను అరికట్టండి



గాలివీడు, డిసెంబర్ 31, మనం న్యూస్:భారతదేశాన్ని అన్యాప్రదంగా పాలించిన ఆంగ్లేయుల కాలం నాటి ఆచార సంస్కృతులను వెంటనే అరికట్టుటకు భారతీయులందరూ సమైక్యంగా కృషి చేయాల్సిన సమయం ఆసన్నమైందని సమరసత సేవా ఫౌండేషన్ ధర్మప్రచారక్ బెల్లాల రవీంద్రారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక సమరసత కార్యాలయంలో మాట్లాడుతూ ఆంగ్లయులు హిందూ ఆచారాలను కాలరాచి వారి ఆచార సంస్కృతులను మన కంటగట్టడం జరిగిందన్నారు. జనవరి మొదటి సంవత్సరంతో మనకు ఎలాంటి సంబంధం లేదని, మనకు ప్రధానమైంది, ఉగాదితో మొదటి సంవత్సరం ఆరంభమవుతుందన్నారు. యావత్ ప్రపంచానికి అనునిత్యం వెలుగునిస్తున్న సైర్యభగవానుడు ఆవిర్భవించిన ఆదిఆవరం మధ్యమాంస సమాధులు వినియోగం ప్రవేశపెట్టింది ఆంగ్లేయులేనన్నారు. భారతయులు ఇకనుంవనా ఆంగ్లేయుల ఆచారాలకు స్వస్తి పలికి భారతీయ ఆచారాలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు శేఖర్‌నాయుడు, రమణ, శివారెడ్డి, ఈశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమిమా ఊరుపై సమీక్షా సమావేశం



గాలివీడు, డిసెంబర్ 31, మనం న్యూస్:జనవరి 2 నుంచి జరగనున్న జన్మభూమిమా ఊరు కార్యక్రమంపై ఆదివారం ఎంపీడీవో కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. మండల ప్రత్యేకాధికారి వెంకటరమణ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో న్మభూమిమా ఊరు కార్యక్రమంపై కార్యాచరణ తదితర అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ భవానీ, ఎంపీడీవో వెంకటసుబ్బయ్య, ఎంఈవో పెంచలయ్య, ఏవో రామాంజనేయాచారి, ఆర్ఐ యనీత్‌కుమార్‌రెడ్డి, వీఆర్‌వో రవీంద్రారెడ్డి, క్రిష్టప్ప, శ్రీనివాసులు,వెంకోజీరావు, పంచాయతీ కార్యదర్శులు క్రిష్ణమూర్తిరెడ్డి, ఆదినారాయణరెడ్డి,రజనీష్‌రెడ్డి, గంగయ్య, రమణ, సులోచనమ్మ తదితరులు పాల్గొన్నారు.

భక్తులతో కిటకిటలాడిన శ్రీ దేవరరాయి నల్లగంగమ్మ తల్లి ఆలయం

సంబేపల్లె, డిసెంబర్ 31, మనం న్యూస్:సంబేపల్లె మండలంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ దేవరరాయి నల్లగంగమ్మ తల్లి ఆలయం ఆదివారం కావడంతో భక్తులతో కిటకిటలాడింది. మండలం నుండే కాకుండా ఇతర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారి ఆలయానికి తరలివచ్చారు. ఈ సందర్భంగా మొక్కులు తీరిన భక్తులు అమ్మవారి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి బోనాలు సమర్పించారు. అనంతరం బంధుమిత్రులతో కలిసి విందును ఆరగించారు. వచ్చిన భక్తాదులకు తీర్థప్రసాదాలను ఆలయ అర్చకులు అందజేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయ ఈవో మహేశ్వర‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షించారు. పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారిని దర్శించుకొని తమ మొక్కులను తీర్చుకోవడం జరిగింది. ఆలయ ఈవో మహేశ్వర‌రెడ్డి భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు ఏర్పాట్లను గావించారు.

బీసీల సంక్షేమమే వైసీపీ ధ్యేయం



రాయచోటి, డిసెంబర్ 31, మనం న్యూస్:బీసీల సంక్షేమమే వైసీపీ ధ్యేయమని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన తన కార్యాలయంలో వైసీపీ బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి విజయభాస్కర్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వెనుకబడిన వర్గాలకు వైఎస్ఆర్ పెట్టపీట వేశారన్నారు. వైఎస్ఆర్ బాటలోనే వైఎస్ జగన్ పయనిస్తున్నారన్నారు. వెనుకబడిన వర్గాల సమస్యలు, స్థితిగతులను తెలుసుకునేందుకు బీసీ అధ్యయన కమిటీని జగన్ వేశారన్నారు. వైసీపీ అధికారంలోకి వస్తే బడుగు, బలహీన, మైనార్టీ వర్గాలకు 45 ఏళ్లకే వైఎస్ఆర్ చేయూత కింద పెన్షన్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రజాసంకల్పయాత్ర ముగిసిన వెంటనే బీసీ మహాసభను నిర్వహించడం జరుగుతుందన్నారు. క్యాలెండర్లను ముద్రించి పంపిణీ చేస్తున్న విజయభాస్కర్ కృషిని ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఫయాజురేహమాన్, చిన్నమండెం మండల పరిషత్ ఉపాధ్యక్షుడు మునల్‌రెడ్డి, సర్పంచ శ్రీనివాసులరెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి, యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మదన్‌మోహన్‌రెడ్డి, వడ్డే వెంకటరమణారెడ్డి, ఫయాజ్ అహమ్మద్, యువజన విభాగం నాయకులు మోక్షిత్, కిశోర్, అజీర్, మణికంఠ, తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీలపైన దాడి హేయమైన చర్య



రాయచోటి, డిసెంబర్ 31, మనం న్యూస్:రాజమండ్రిలో మౌజాన్‌ను అతి కిరాతకంగా హత్య చేయడం చాలా హేయమైన చర్య అని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో ఏ ఒక్కరికీ భద్రత లేకుండా పోతోందన్నారు. ఎక్కడ చూసినా రౌడీయిజం అవినీతి పెట్రేగి పోతోందన్నారు. మౌజాన్‌ను హత్య చేసిన దోషులపైన కఠినంగా శిక్షించా లన్నారు. హత్యకు గురైన మౌజాన్ కుటుంబసభ్యులను ఆదుకోవాలన్నారు. చట్టాలను, న్యాయాలను అమలుపై ప్రభుత్వం కఠినవైఖరి అవలంభించా లన్నారు. మౌజాన్ హత్యను తీవ్రంగా ఖండిస్తున్నామని, దీనిని ప్రభుత్వమే నౌతిక బాధ్యత వహించాలని, భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఫయాజుర్‌రెహమాన్, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ అఫ్జల్‌అలీఖాన్, వైసీపీ నాయకులు ఫయాజ్‌అహమ్మద్ పాల్గొన్నారు.

భక్తుల కొంగు బంగారం గంగమ్మ తల్లి

రాయచోటి, డిసెంబర్ 31, మనం న్యూస్:రాయలసీమ వ్యాప్తంగానే ప్రసిద్ధి చెందిన లక్కిరెడ్డిపల్లె మండలంలోని అనంతపురం గ్రామంలో వెలిసియున్న శ్రీశ్రీశ్రీ గంగమ్మ తల్లి భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతోంది. ఈ సందర్భంగా అమ్మవారికి గంగమ్మ తల్లికి పుష్పాలతో ప్రత్యేక అలంకరణలు గావించారు. మండలం నుండే కాకుండా జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి భక్తులు అమ్మవారి ఆలయానికి తరలివచ్చారు. మొక్కుబడులు తీరిన భక్తులు అమ్మవారి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించి బోనాలు సమర్పించారు. అనంతరం బంధుమిత్రులతో కలిసి విందును ఆరగించారు.

ముందుకు సాగని పేదవాడి పక్కా గృహాల నిర్మాణం

దొరవారిసత్రం, మనం న్యూస్, డిసెంబర్ 31: ఎన్నో వాగ్దానాలు, పథకాలు, నిబంధనలున్నా పేదరిక నిర్మూలన అనేది అతిశయోక్తిగానే వుంది. దొరవారిసత్రం మండలంలో 46 రెవెన్యూ గ్రామాలతోపాటు మరో చిన్న గ్రామాలు 5 వున్నాయి. పక్కా గృహాలు పూర్తిగా నిర్మించుకోని కుటుంబాలు 30 శాతం వరకు వున్నాయి. అసంపూర్తిగా మధ్యలో ఆపివేయడం, లేక మొండిగోడలు, మరో విధంగా ఇటుకరాళ్లు కనిపిస్తూ కాపురం వుంటున్న ఇళ్లు 15 శాతం వరకు వున్నాయి. కల్లూరు, కల్లూరు కండ్రిగ, మీజూరు, కారికాడు, నాగనేరి, బూదూరు, ఉచ్చూరు, తుంగమడుగు తదితర గ్రామాలలో పేరుకు మాత్రమే పక్కా గృహాలు, లోపలికి వెళ్తే కింద ఇసుక వుంటుంది. మరికొన్ని ఇళ్లలో లోపలికి వెళ్లి చూస్తే ఫ్లోరింగ్, ప్లాస్టరింగ్ వుంటే వెలుపల ప్లాస్టరింగ్ వుండదు. ఇటుకరాళ్లను అమర్చిన గోడలు కనిపిస్తుంటాయి. ఇలా వుంది ఈ మండలంలోని పేద, మధ్యతరగతి కుటుంబాల జీవన స్థితిగతులు. అలాగే పక్కా గృహాలు మంజూరు కావాలంటే అధికార పార్టీ అని ముద్ర వుండాలి. మరోవైపు జన్మభూమి కమిటీకి అనుకూలంగా వుండాలి. ఇలా వుంటేనే పక్కా గృహాలు మంజూరవుతున్నాయని గ్రామస్తులు మనం



న్యూస్‌కి తెలిపారు. ఈ రెండు పరీక్షలు అధిగమించి క్రికెట్‌లో ఫైనల్‌కు చేరినట్లు వచ్చిన లబ్దిదారుడికి ఇళ్లు మంజూరైనట్లు ధృవీకరణ పత్రం తీసుకొని దొరవారిసత్రం హౌసింగ్ కార్యాలయానికి వెళ్తే చాలు..వారు బిల్లులు మంజూరు చేయాలంటే లబ్దిదారులు ఎంతో కొంత ముట్టచెప్పాల్సిందే. అలా చేయనిదే బిల్లులు మంజూరు కావడం లేదు. మంజూరు చేసిన లబ్దిదారు నుంచి బ్యాంకు ఖాతాలో నగదు జమ కావాలంటే అదృష్టం మీద ఆధారపడి వుంటుందని లబ్దిదారులు ఆరోపిస్తున్నారు. బ్యాంకు లావాదేవీలు సక్రమంగా లేనిచో ఆ అకౌంట్‌లు స్థంభించిపోవడంతో లబ్దిదారుల బాధలు వర్ణనాతీతంగా వుంది. బ్యాంకులలో అవినీతి లేకపోయినా, పక్కా గృహాల లబ్దిదారులను బ్యాంకు అధికారులు సానుకూలంగా సమాధానం చెప్పడంలేదని వాపోయారు. సిమెంటు కొరకు బజారుకు వెళితే రూ.300ల నుంచి రూ.400ల వరకు వుంది. ఒక బస్తాకు ఇంత ధర వుంటే ఇంటి నిర్మాణానికి సుమారు 120 నుంచి 200 బస్తాలవరకు అవసరముంది. ఇది అంతయూ ఒక ఎత్తు అయితే, బేల్దార్లు, మేస్త్రీలకు, సాయంత్రం 5 గంటలకు వారి కూలీ డబ్బులు నవ్వుతూ ఖచ్చితంగా ఇవ్వాలి. లేదంటే మరుసటి రోజు రారు. నేడు పక్కా గృహాలు కట్టే లబ్దిదారులకు అప్పులు పెద్దగా ఎవరూ ఇవ్వడంలేదు. ఎక్కడ చూసినా కరువే. దీంతో ఈ పక్కా గృహాలు ఇందిరమ్మ పథకం నుంచి ఎన్టీఆర్ భరోసా పక్కా గృహాలు తదితర పేర్లతో మారుస్తుండినా, ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదు. పేద కుటుంబాలవారు ఇంకా నిరుపేదలుగానే మారుతున్నారు. ఈ మండలం సొంత ఇంటి కల నిజంగానే కలగానే వుంది. ప్రస్తుతం ఒక ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం లక్షా 80 వేలు ఇస్తున్నామని ప్రకటించినా, ఆ మొత్తాన్ని పూర్తిగా లబ్దిపొందినవారు ఒక్కరూ కనిపించడంలేదు. ప్రభుత్వమే అధికంగా నిధులు కేటాయించి ఒక ప్రణాళికాబద్ధంగా స్వయంగా నిర్మిస్తే తప్ప పేదల గృహాలు అసంపూర్తిగానే వుండనున్నాయి.

జన్మభూమి- మావూరును విజయవంతం చేయండి

- ఎంపీడీఓ శివయ్య

నాయుడుపేట రూరల్, మనం న్యూస్, డిసెంబర్ 31: రాష్ట్ర ప్రభుత్వం జనవరి 2 నుంచి 10వ తేదీ వరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న జన్మభూమి- మావూరు కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని నాయుడుపేట ఎంపీడీఓ జి.శివయ్య కోరారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. మండలంలో జన్మభూమి-మావూరు కార్యక్రమానికి అధికారులు రెంటు టీములుగా ఏర్పడి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

తహసిల్దార్ తోపాటు క్లస్టర్ రిసోర్స్ పర్సన్ పంచాయతీరాజ్ ఎఇ, నీటిపారుదలశాఖ ఎఇ, గృహనిర్మాణశాఖ ఎఇ, వెటర్నరీ అసిస్టెంటు, ఐసిడిఎస్ సూపర్‌వై జర్, ఉపాధిహామీ ఎపిఓ, ఐకెపి ఎపియం, హెల్త్ సూపర్‌వైజర్ ఒక బృందంగా ఏర్పడి జన్మభూ మి-మావూరు కార్యక్ర మంలో పాల్గొంటారని తెలిపారు. ఈ బృందం జనవరి 2 తిమ్మాజీ కండ్రిగ, జనవరి 3 బీమవరం, జనవరి 4 చిగురు పాడు, జనవరి 5 పుదూరు, జనవరి 6 జువ్వల పాళెం, జనవరి 7 మేనకూరు, జనవరి 8 ద్వారకాపురం, జనవరి 9 విన్నమాల, జనవరి 10 కలిపే డు పంచాయతీలలో పాల్గొంటుందని ఆయన తెలిపారు. ఎంపీడీఓ, డిప్యూటీ తహసిల్దార్, ఎంఇఓ, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ, వ్యవసాయ శాఖ ఎఓ, వెటర్నరీ అసిస్టెంట్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్, ఐకెపి సిసి, వైద్యాధికారి గొట్టుప్రోలు బృందం కార్యక్రమంలో పాల్గొంటుంది. ఈ బృందం జనవరి 2 చిలమత్తూరు, జనవరి 3 కూచివాడ, జనవరి 4 కాపులూరు, జనవరి 5 పండ్లూరు, జనవరి 6 మరపల్లి, జనవరి 7 అన్నమేడు, జనవరి 8 అరవ పెరిమిడి, జనవరి 9 పూడేరు, జనవరి 10 గొట్టిప్రోలు పంచాయతీలలో జరిగే జన్మభూమి- మావూరు కార్యక్రమంలో పాల్గొంటుందని ఆయన తెలిపారు. జన్మభూమి-మావూరు కార్యక్రమం ఉదయం 10-30 గంటలకు ప్రారంభమై ప్రజా సమస్యల పరిష్కారానికి ఈ బృందాలు పనిచేస్తాయని ఆయన పేర్కొన్నారు.

ఘనంగా నూతన ఆంగ్ల సంవత్సర సంబరాలు

నాయుడుపేట రూరల్, మనం న్యూస్, డిసెంబర్ 31: నాయుడుపేట పట్టణంలో 2017 చివరి దినం డిసెంబర్ 31కి వీడ్కోలు పలుకుతూ...2018 ఆంగ్ల సంవత్సరాన్ని స్వాగతం పలుకుతూ ప్రజలు, యువతీయువకులు ఆదివారం రాత్రి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ముఖ్యంగా యువత అర్ధరాత్రి 12 గంటల తర్వాత న్యూ ఈయర్ కేక్‌ను కట్‌చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆనందోత్సాహాలతో గడిపారు. పట్టణంలో ప్రధాన కూడలి అయిన అంబేద్కర్ విగ్రహం పోలీస్ స్టేషన్ ప్రాంతం గాంధీమందిర్ సెంటర్, సిఎస్.తేజ సెంటర్, ప్రభుత్వాసుపత్రి కూడలి, బజారు వీధి కూడ లి తదితర ప్రాంతాల్లో బాణాసంచా కాలుస్తూ, మిఠాయిలు పంచుకుంటూ నూతన ఆంగ్ల సంవత్సర స్వాగత వేడుకలు జరుపుకున్నారు. పోలీసులు ఎప్పటికప్పుడు యువత సంబరాలపై నిఘావుంచి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా తగిన బందోబస్తు ఏర్పాటు చేశారు. ముందస్తు చర్యల్లో భాగంగా యువకులు మద్యం సేవించి నేరాలకు పాల్పడకుండా ముందుగా గమనించి, అట్టివారిని స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చి పంపారు. సంబరాల్లో ముందస్తుగా ప్రభుత్వ నిబంధనల మేరకు రాత్రి 12 గంటల వరకు మద్యం దుకాణాలు తెరచివుంచడంతో యువతకు సంబరాలు మరింత ఉత్తేజాన్ని నింపాయి. నూతన ఆంగ్ల సంవత్సర సంబరాలలో భాగంగా రెస్టారెంట్లు, హోటళ్లు, డాబాలు ప్రజలను ఆకట్టుకునేందుకు అనేక వినూత్నమైన ఆఫర్లతో ఆహార పదార్థాలను విక్రయించారు. దీంతో యువత సంబరాలు అంబరాన్నంటాయి. మొదటగా ప్రభుత్వ నిబంధనల మేరకు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించరాదని ఆదేశాలు జారీ చేసింది. అయితే హైకోర్టు ఆ నిబంధనలను కొట్టిపారేయడంతో ప్రజల్లో సంబరాలు మరింత ఉత్తేజాన్ని నింపే విధంగా వున్నాయని పలువురు అభిప్రాయపడ్డారు.

ప్రమాద స్థలాన్ని పరిశీలించిన డిఎస్‌పి

నాయుడుపేట రూరల్, మనం న్యూస్, డిసెంబర్ 31: నాయుడుపేట మండలం మేనకూరు పారిశ్రామిక వాడలో హిందూస్థాన్ పరిశ్రమలో జరిగిన గ్యాస్ లీక్ ప్రమాద స్థలంను గూడూరు డిఎస్‌పి వివిఎస్.రాంబాబు ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రమాదం జరిగిన తీరు పరిశ్రమ యాజమాన్యంను అడిగి తెలుసుకున్నారు. పరిశ్రమలో పనిచేసే కార్మికులకు యాజమాన్యం కల్పిస్తున్న సౌకర్యాలపై ఆరా తీశారు. ఇకపై పరిశ్రమల్లో ప్రమాదాలు జరగకుండా యాజమాన్యాలు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. కార్మికుల పట్ల ఎప్పటికప్పుడు భద్రతాపరమైన సలహాలు, సూచనలు యాజమాన్యాలు అందించాలని ఆయన కోరారు. గాయపడిన క్షతగాత్రుల యోగక్షేమాలను యాజమాన్యం నుంచి అడిగి తెలుసుకున్నారు. ప్రతి పరిశ్రమలో ప్రమాదాలు సంభవించిన సమయంలో కార్మికుల రక్షణ నిమిత్తం అంబులెన్స్ తప్పనిసరిగా ఉపయోగించాలని ఆయన అన్నారు.

ప్రమాదం జరిగిన వెంటనే పోలీసులకు ఆయా యాజమాన్యాలు సమాచారం అందించాలని ఆయన సూచించారు. అనంతరం మేనకూరు పారిశ్రామికవాడ అంతయూ కలియతిరిగి పరిశ్రమల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట సిఐ వి.మల్లికార్జునరావు, ఎస్ఐ ఎం.రవినాయక్, హెడ్‌కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, సిబ్బంది వున్నారు.

నెల్లూరు

సత్రం జన్మభూమి షెడ్యూలు

దొరవారిసత్రం, మనం న్యూస్, డిసెంబర్ 31: మండలంలో జనవరి 2 నుంచి 6 రోజులపాటు జన్మభూమి కార్యక్రమాలు జరుగనున్నాయి. ఫ్లెమింగో ఫెస్టివల్ జరుగనుండడంతో 6 నుంచి 9వ తేదీ వరకు విరామం ప్రకటించారు. ఈ నెల 2 మీజూరు, వేణుంబాకం, నేలపట్టు, మినమలమూడి గ్రామ పంచాయతీలు, 3న కొత్తపల్లి, నెల్లూరు పల్లి. సింగనాల్తూరు, తల్లంపాడు గ్రామాలు, 4న ఆనెపూడి, తనియాలి, పూలతోట, కల్లూరు, 5న నెలబల్లి, మోదుగులపాళెం, ఉచ్చూరు, శ్రీధర్‌మల్లి, 10న పోలిరెడ్డిపాళెం, తొగరాముడి, అక్కరపాక, వెదురుపట్టు గ్రామాలు, 11న బూదూరు, ఏకొల్లు పంచాయతీలు. ఈ గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమాలు జరుగనున్నాయి. రోజుకు నాలుగు టీముల ద్వారా జన్మభూమి కార్యక్రమం నిర్వహించనున్నారు. ఒక్కొక్క టీమ్‌కు తహసిల్దార్ వెంకటేశ్వర్‌రావు, డిప్యూటీ తహసిల్దార్ వసంతమ్మ, ఎండిఓ చంద్రశేఖర్, పంచాయతీ అధికారి రాజశేఖర్‌ల ఆధ్వర్యంలో జన్మభూమి కార్యక్రమాలు జరుగనున్నాయి.

జనవరి 6 నుంచి డిసిసిఎ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్

వింజమూరు, మనం న్యూస్, డిసెంబర్ 31: స్థానిక బిసి కాలనీ క్రీడా మైదానంలో జనవరి 6 నుంచి డిసిసిఎ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు డిసిసిఎ సభ్యులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలో మొదటి బహుమతిగా రూ.12,116లు, రన్నర్స్‌కు రూ.8,116లు నగదు బహుమతి కలదన్నారు. మ్యాన్ ఆఫ్ ది సిరీస్, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ (ఫైనల్‌కు మాత్రమే) ఇస్తామన్నారు. రూ.300 ఎంట్రీ ఫీజు చెల్లించి జనవరి 5 లోగా జట్టు పేరు నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు ఫోన్ నెం.8977801143 లకు సంప్రదించాలని తెలిపారు.

భక్తి శ్రద్ధలతో క్రైస్తవుల ప్రార్థనలు

మర్రిపాడు, మనం న్యూస్, డిసెంబర్ 31: మర్రిపాడు మండల పరిధిలోని పొంగూరు గ్రామంలో తెలుగు బాప్టిస్టు చర్చిలో ఆదివారం పాస్టర్ తిమోతి మాట్లాడుతూ ఏసుక్రీస్తు మాదిరిగా మనం పరస్పరం ప్రేమానురాగాలతో జీవించాలని, దేవుని యందు భయభక్తులు కలిగివుండాలన్నారు. ఈ కార్యక్రమంలో బెంగుళూరు నుండి బి. చిన్నయ్య మాట్లాడుతూ ఆదివారం రాత్రి 10 గంటల నుంచి సంఘస్తులందరూ కలిసి కేక్ కట్‌చేసుకుని న్యూ ఈయర్ శుభాకాంక్షలు ఘనంగా తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు ఎస్.శ్యామ్‌సన్, బి.గురవయ్య, ఎస్.బాబు, ఎస్.ఇజ్రాయిల్, జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీఅచ్చిమాంబ పేరంటాళ్లకు ఘనంగా పూజలు

మర్రిపాడు, మనం న్యూస్, డిసెంబర్ 31: మర్రిపాడు మండల పరిధిలోని తొంగూరు మాలిచేలలో వెలసియున్న శ్రీ అచ్చిమాంబ పేరంటాళ్లు అమ్మవారికి ఆదివారం ఆలయ పూజారి వెంకటేశ్వర్లు అమ్మవారికి పసుపు, కుంకుమలను అర్పించారు. కొన్ని గ్రామాలైన అనంతపురం, తాటిపత్రి, వింజమూరు, దుత్తలూరు, ఆత్మకూరు, పలు గ్రామాల నుండి భక్తులు విచ్చేసి అమ్మవారికి పొంగళ్లు పొంగించి ప్రత్యేక పూజలు చేశారు. ప్రసాదాలు అందరికీ పంపిణీ చేశారు. ఆలయ కమిటీ వారు మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పెద్దలు మోదేపల్లి అచ్చయ్యనాయుడు, మోదేపల్లి శివరామయ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు.

జనవరి 5న మెగా టాలెంట్ టెస్ట్

వింజమూరు, మనం న్యూస్, డిసెంబర్ 31: శ్రీ వివేకానంద యువజన సంఘం, ఆర్‌కె. ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో మండలంలోని చాకలికొండలో జనవరి 5న నియోజకవర్గ స్థాయి మెగా టాలెంట్ టెస్ట్ నిర్వహించనున్నట్లు ప్రధానోపాధ్యాయులు సి.మాల్యాద్రి ఆదివారం తెలిపారు. 6 నుంచి 10 తరగతులకు సంబంధించిన సిలబస్, కరెంట్‌పై జికెలో 100 ప్రశ్నలకు ఆబ్జెక్టివ్ టైప్‌లో పరీక్షలు నిర్వహిస్తామన్నారు. కేవలం ప్రభుత్వ జిల్లా పరిషత్,మోడల్, కెజివివి, ఎయిడెడ్ పాఠశాలల్లో చదివే విద్యార్థినీ విద్యార్థులు మాత్రమే అర్హులన్నారు. ప్రతి పాఠశాల నుంచి ఐదుగురు విద్యార్థులు బృందంగా ఈ పరీక్షలో పాల్గొనవచ్చునన్నారు. ప్రతిభ చాటిన వారికి మొదటి బహుమతిగా రూ.5,116లు, రెండవ బహుమతిగా రూ.3,116లు, మూడవ బహుమతిగా 2,116లు అందజేస్తామన్నారు. కావున ఉపాధ్యాయులు ప్రతి పాఠశాల నుంచి విద్యార్థినీ విద్యార్థులు పరీక్షకు హాజరు కావాలన్నారు.

నెల్లూరు

దేవాలయానికి మైక్ సెట్టు విరాళం



పొదలకూరు, మనం న్యూస్, డిసెంబర్ 31ఃస్థానిక గ్రామిక నగర్‌లో వున్న దేవాలయానికి పట్టణ టీడీపీ నాయకులు ఆదివారం మైక్ సెట్టు విరాళంగా అందజేశారు. అనంతరం పట్టణ టీడీపీ అధ్యక్షులు మల్లికార్జున నాయుడు మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఇంటింటికీ టీడీపీ కార్యక్రమంలో గ్రామిక్ నగర్‌లో పర్యటించిన టీడీపీ నాయకులకు దేవాలయానికి మైక్ సెట్టు అవసరమని కాలనీవాసులు తెలిపారన్నారు. అందుకుగాను రూ.8 వేలతో మైక్‌సెట్టును కొనుగోలుచేసి విరాళంగా ఇచ్చామన్నారు. గ్రామిక్ నగర్ ప్రజలను అన్నివిధాలా ఆదుకుంటామని మల్లికార్జున నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో జన్మభూమి కమిటీ సభ్యులు వెంకటేశ్వరనాయుడు, టీడీపీ నాయకులు సుందరరామిరెడ్డి, శోభన్‌బాబు, నరసప్పనాయుడు, కాలనీవాసులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



పొదలకూరు, మనం న్యూస్, డిసెంబర్ 31ఃపట్టణంలో ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఆదివారం ఉదయం పట్టణ జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని 2018 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా జూనియర్ ఎన్టీఆర్ నాయకులు దినకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం దినకర్ మాట్లాడుతూ ప్రతి ఏడాది జూనియర్ ఎన్టీఆర్ ఫోటో కలిగిన క్యాలెండర్‌ను జిల్లాలో అన్నిచోట్ల పంపిణీ చేస్తామన్నారు. పట్టణానికి చెందిన ఎన్టీఆర్ అభిమానులు వారి సొంత నిధులతో క్యాలెండర్లు ముద్రించి పంపిణీ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మల్లికార్జు నాయుడు, వెంకటేశ్వర్లు నాయుడు, వేణుగోపాల్‌రెడ్డి, మస్తాన్‌నాయుడు, గిరీష్, అభిమానులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణే లక్ష్యంగా పనిచేస్తాం

నాయుడుపేట, మనం న్యూస్, డిసెంబర్ 31ఃనాయుడుపేట సర్కిల్ పరిధిలో 2018 నూతన సంవత్సరంలో నేరాల నియంత్రణే లక్ష్యంగా పనిచేస్తామని సిఐ మల్లికార్జునరావు అన్నారు. ఆదివారం ఆయన నాయుడుపేట, దొరవారిసత్రం, పెళ్లకూరు మండలాల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్ష లు తెలిపారు. ఈ నూతన సంవత్సరంలో గ్రామాల్లో పోలీసులు పర్యటించి నేరాలు జరగకుండా ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. గ్రామాల్లో ఏవైనా సమస్యలుంటే నేరుగా ఆయా పోలీస్ స్టేషన్‌లకు వచ్చి పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. పోలీసులకు ప్రజలు సహకరించి సమస్యలు ఉత్పన్నం కాకుండా చూడాలని ఆయన కోరారు. ఆయన వెంట నాయుడుపేట ఎస్ఐ ఎం.రవినాయక్ వున్నారు.

ట్రాక్టర్ ఢీ: గేదె మృతి ఇద్దరికి తీవ్ర గాయాలు

కడప, డిసెంబర్ 31 మనం బ్యూరో న్యూస్ : మండలంలోని కేకే వడ్డిపల్లె వద్ద పెనగలూరు మండలం నుండి చిట్వేలి మండలానికి ఇసుక తోలుకుని వచ్చి మరళ పెనగలూరుకు వెళ్తుండగా ట్రాక్టర్ వడ్డిపల్లె నుండి మేత కొరకు గేదెను తోలుకుని పోతుండగా ట్రాక్టర్ ఢీకొనడంతో గేదె అక్కడికక్కడే మృతి చెందిందని రాయని వెంకటమ్మరాయని కొండమ్మ ఇద్దరు మహిళలకు తీవ్ర గాయాలయ్యాయని, చికిత్స నిమిత్తం తిరుపతికి తరలించడం జరిగిందని, ప్రమాదానికి కారకుడైన ట్రాక్టర్ డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

తహశీల్దార్ కార్యాలయామా.... మజాకా...!

- చక్రం తిప్పిన చిరుద్యోగి డబ్బుకొట్టు... పట్టాపట్టు..
- ట్రాన్స్‌ఫర్ అయిపోయిన తహశీల్దార్ చేతివాటం
- ఆందోళన చెందిన చేనేత కార్మికులు
- రాత్రికి రాత్రే పట్టాలు సిద్ధం చేసిన రెవెన్యూ యంత్రాంగం

కడప, డిసెంబర్ 31 మనం న్యూస్ : ఒంటిమిట్ట తహశీల్దార్ కార్యాలయమా... మజాకా...! అన్న చందంగా ఒంటిమిట్ట తహశీల్దార్ కార్యాలయంలో జరుగుతున్న వైనం ఇలా ఉంది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా పేదలకు నివాస స్థలం ఇవ్వమంటే ఒంటిమిట్ట తహశీల్దార్ కార్యాలయంలో ఇక్కడ తహశీల్దార్‌గా పనిచేసి ఇటీవల బదిలీపై వెళ్లిన తహశీల్దార్ నిర్వాకం ఇలా ఉంది. ప్రభుత్వ విప్, రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి ఒంటిమిట్ట విలేకరులందరికీ ముకుందాశ్రమం వద్ద ఇంటి స్థలాలు ఇవ్వమని కోరారు.

అయితే అందుకు విరుద్ధంగా బదిలీ అయిన తహశీల్దార్ ఈ రెవెన్యూ కార్యాలయంలో పనిచేస్తున్న ఓ చిరు ఉద్యోగి చక్రం తిప్పి ముడుపులు తీసుకుని కొత్తమాధవరం గ్రామ పంచాయితీలోని పంచాయితీ కార్యాలయం నందు 2 సెంట్లు లెక్కన నలుగురికి పట్టాలిచ్చేందుకు రంగం సిద్ధం చేశారు. ఇది తెలుసుకున్న పాత్రికేయ మిత్రులు, కొత్త మాధవరం చేనేత కార్మికులు, గ్రామ పెద్దలు ఆందోళన వ్యక్తం చేస్తూ ఈ స్థలం ఎన్నో ఏళ్ళ నుంచి మాజీ మంత్రి స్వర్గీయ బండారు రత్నసభాపతి చేనేత కార్మికులపై అభిమానంతో 36 సెంట్ల స్థలాన్ని చేనేత కార్మికుల అభివృద్ధి పనుల కోసం కేటాయించడం జరిగింది. అయితే నేడు రెవెన్యూ అధికారులు ఒక రెవెన్యూ కార్యాలయంలో పనిచేసే ఒక చిరుద్యోగి గతంలో పాత్రికేయుని పనిచేసి, అతని సహాయంతో చిరుద్యోగం పొందిన రెవెన్యూ చిరుద్యోగి రెవెన్యూ యంత్రాంగాన్ని మోసం చేసి అతను కూడా కొత్త మాధవరంలో పట్టా ఇస్తారనే ఉద్దేశ్యంతో ఈ తతంగం నడిపినట్లు చేనేత కార్మికుల ఆరోపణ. చట్ట ప్రకారం ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న వ్యక్తికి ఎలా పట్టాలిస్తారంటూ మండల తెలుగు దేశం పార్టీ ఉపాధ్యక్షులు చింతగింజల సుబ్రమణ్యం, సీనియర్ తెలుగు దేశం నాయకుడు నామాల వెంకట సుబ్బయ్య ఆరోపించారు. ఈ విషయం తెలుసుకున్న చేనేత కార్మికులు చరవాణిలో రాష్ట్ర డైరెక్టర్ కొమర వెంకట నరసయ్యకు, శాసన సభ్యుడు మేడా మల్లికార్జున రెడ్డి వారి ఆవేదనను వ్యక్తం చేశారు. ఇది తెలుసుకున్న ఎమ్మెల్యే హుటా హుటిన ఒంటిమిట్ట హరిత హోటల్‌కు రావడం, అక్కడ చేనేత కార్మికులంతా ఇదేం పద్ధతి, ఎవరో పెద్దాయన ఇచ్చిన స్థలంలో కొందరు విలేకరులు పాత్రికేయ ముసుగులో కబ్జా చేయడం దారుణమని ఎమ్మెల్యేకు చెప్పగా ఎమ్మెల్యే వెంటనే స్పందించి తన చరవాణితో ఆర్‌డీఓతో ఇది పద్ధతి కాదని, ఆ 36 సెంట్లు చేనేత కార్మికుల పిల్లల అభివృద్ధి కోసం ఆట స్థలాల కోసం స్థలాన్ని మీరు ఎలా పాత్రికేయులకు ఇస్తారు, ఇస్తే అందరికీ ఒకే చోట ఇవ్వాలి, ఇది దుర్మార్గమైన చర్యని తీవ్రంగా ఖండించడం జరిగింది. స్పందించిన ఆర్‌డీఓ తహశీల్దార్ శిరీషకు ఫోన్ చేసి వెంటనే ఆ పట్టాలను రద్దు చేయమని చెప్పడం జరిగింది. అనంతరం చేనేత కార్మికులు పట్టాలను రద్దు చేయకపోతే పెద్ద ఎత్తున చేనేత కార్మికులతో 4వ తేదీన జరిగే జన్మభూమిని బహిష్కరించడంతోపాటు, కడపచెన్నై జాతీయ రహదారిని స్తంభింపజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నామాల వెంకటయ్య, బొడిచర్ల కృష్ణయ్య, బోగా శంకరయ్య, కేసీ నారాయణ, చేకూరి బాలకృష్ణ, ఆలూరు ప్రసాద్, బోసంగి అయ్యవారయ్య, మాజీ ఎంపీటీసీ బొడిసెల ఈశ్వరయ్య, తెలుగు దేశం నాయకుడు శ్రీహరి, అలాగే ఆలూరి నరసింహులు, పెద్ద ఎత్తున చేనేత కార్మికులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

కడప, డిసెంబర్ 31 మనం బ్యూరో న్యూస్ : పట్టణంలోని స్థానిక కుమ్మర వీధిలో నాయినీ లక్ష్మీదేవి (18) అనే మహిళ అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న ఎస్సై డాక్టర్ నాయక్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిసరాలు పరిశీలించడం జరిగింది. వివరాల్లోకి వెళ్లితే.... ఓబులవారిపల్లి మండలం, కటికంవారిపల్లెకు చెందిన రామక్క కుమార్తె నాయినీ లక్ష్మీదేవిని చిట్వేలి మండలం, కుమ్మరవీధికి చెందిన నాయినీ సుబ్రమణ్యం కుమారుడు నాయినీ వెంకటేష్‌కు ఇచ్చి 2 సంవత్సరాల క్రితం వివాహం చేయడం జరిగింది. ఇటీవల నాయినీ లక్ష్మీదేవి 4 నెలల క్రితం మగ బిడ్డను ప్రసవించి మూడు నెలల పాటు తల్లి ఇంట్లో ఉండి గత 20 రోజుల క్రితం అత్తవారి ఇంటికి రావడం జరిగింది. అయితే శనివారం రాత్రి వారి మధ్య ఘర్షణ జరిగిందో, ఏమో తెలియదు కానీ మృతురాలి భర్త వెంకటేష్ మాత్రం ఉరి వేసుకుని చనిపోయిందని చెప్పడం జరిగింది. అయితే మృతురాలి తల్లి నా కూతురిని అత్తమామలు సుబ్రమణ్యం, సుబ్బమ్మ, బావ శివ, తోడికోడలు శివ కుమారి, భర్త వెంకటేష్ అయిదుగురూ కలిసి చంపి, ఉరివేసుకుందని నాటకం ఆడుతున్నారని ఆరోపించడం జరిగింది. నేరస్తుడు వెంకటేష్‌ను పోలీసులు అదుపులోకి తీసుకోవడం జరిగింది. ఈ సంఘటనా స్థలాన్ని రాజంపేట డిఎస్పీ సందర్శించి కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది.

నూతన సంవత్సరం ప్రజలకు మేలు కలిగించాలి



కడప, డిసెంబర్ 31 మనం బ్యూరో న్యూస్ : 2018 నూతన సంవత్సరం రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనించాలని ప్రజలందరికీ మేలు జరగాలని బిషప్ డాక్టర్ ఫిలిప్ ఆదివారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కువైట్‌లోని ఎన్ఆర్టీ కో ఆర్డినేటర్ షేక్ రహమతుల్లా యేసుక్రీస్తు ప్రార్థనా మందిరంలో బిషప్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి కేక్‌ను తినిపించారు. ఈ సందర్భంగా బిషప్ ప్రసంగిస్తూ కువైట్‌లో ఉన్న ప్రతి భారతీయుడు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకూడదని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫాస్టరమ్మ, విజయమ్మ, నగర మైనార్టీ ప్రముఖులు బుకారీ సాహెబ్, రాయల్ కరీముల్లా, నాసర్, కరీం బాబ, ఆరీఫ్ పాల్గొన్నారు.

నియంతృత్వ ప్రభుత్వాలకు విద్యార్థులే ప్రతిపక్షం కావాలి

- విద్యా, వైద్యం పూర్తిగా ప్రభుత్వమే అందించాలి
- విద్యార్థి పోరాటాలతోనే ఉక్కు పరిశ్రమ సాధ్యం
- ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి వి.గంగాసురేష్



కడప, డిసెంబర్ 31 మనం బ్యూరో న్యూస్ : దేశంలో, రాష్ట్రంలో మోడీ, బాబుల నియంతృత్వ పాలనకు విద్యార్థులే ప్రతిపక్షమై ఎన్నికల హామీలకు కడప ఉక్కు పరిశ్రమ కోసం ఉద్యమించి సాధించుకోవాలని ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి వి.గంగాసురేష్ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోఆయన మాట్లాడుతూ ఎఐఎస్ఎఫ్ ఏపీ రాష్ట్ర 47వ మహాసభలు ఈ నెల 28, 29, 30 తేదీలలో జరిగాయని, మొదటి రోజు ప్రదర్శన, బహిరంగ సభ, రెండవ రోజు, మూడవ రోజు ప్రతినిధుల సభ జరిగిందని, ఈ మహాసభలకు 13 జిల్లా ప్రతినిధులు హాజరయ్యారన్నారు. దేశంలో, రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులు రాజకీయ, సామాజిక, ఆర్థిక అంశాలతో పాటు విద్య, వైద్యం, పారిశ్రామిక నిరుద్యోగం, వ్యవసాయ రంగాలపై చర్చించడం జరిగిందన్నారు. దేశంలో బిజేపీ పార్టీ అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీలు అమలు చేయలేదన్నారు. సంవత్సరానికి కోటా ఉద్యోగాలు, అవినీతి నిర్మూలన నల్లధనం వెలికితీత లాంటివి నెరవేర్చకపోగా ప్రశ్నించేవారిపై దాడులు చేస్తుందన్నారు. బిజేపీ, ఆర్ఎస్ఎస్ వంటి సంఘ పరివాహక శక్తులు కులాల మధ్య మతాల మధ్య గొడవలు పెట్టడం గోరక్షక దళాల పేరుతో దళితులు, మైనార్టీలు, ఆదివాసీయులపై దాడులు చేయడం, చంపడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా రచయితలు, మేధావులు, హేతువాదులు, జర్నలిస్టులపై దాడులు చేసి చంపడం జరుగుతుందన్నారు. మతోన్మాద దాడులను ఎఐఎస్ఎఫ్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. పాలకులు ఉక్కు పరిశ్రమ ఎప్పుడు నిర్మిస్తారో, ఎప్పుడు శంకుస్థాపన చేస్తారో స్పష్టంగా చెప్పాలన్నారు. ఈ సమావేశంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పి.అంకుశం, జిల్లా ఉపాధ్యక్షులు ఇ.శరత్, నగర అధ్యక్షులు రాజ్‌కుమార్, ఉపాధ్యక్షులు గంగాధర్ పాల్గొన్నారు.

రాత్రి వేళల్లో అక్రమ ఇసుక రవాణా

నాయుడుపేట, మనం న్యూస్, డిసెంబర్ 31ః నాయుడుపేట మండలం మర్లపల్లి నుంచి రాత్రి వేళల్లో ఇసుక అక్రమంగా తరలించే ట్రాక్టర్‌ను శనివారం రాత్రి పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు ఇచ్చిన సమాచారం మేరకు మర్లపల్లి గ్రామం నుంచి తరచుగా కొన్ని ట్రాక్టర్లు రాత్రి వేళల్లో ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. గ్రామస్తులు ఈ విషయం గమనించి పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు శనివారం రాత్రి కాపుకాసి గ్రామస్తుల సహకారంతో అక్రమంగా తరలించే ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకుని పోలీసు స్టేషన్‌కు తరలించారు. ట్రాక్టర్ యజమాని, డ్రైవర్‌లపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.





ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు
– ఎస్ఐ రవినాయక్

ప్రభుత్వం ప్రజల అవసరాల నిమిత్తం నాయుడుపేట మండలం అయ్యప్పరెడ్డిపాళెం వద్ద ఇసుక రీచ్ ఏర్పాటు చేసిందన్నారు. మండల పరిధిలోని అన్ని గ్రామాలకు అవసరమైన ఇసుకను ఇక్కడి నుంచే తీసుకెళ్లాలి. మరుగుదొడ్ల నిర్మాణం, ఇళ్ల నిర్మాణం కొరకు పంచాయతీ కార్యదర్శి లేక గృహనిర్మాణశాఖ ఎఇ ఇచ్చిన అనుమతి పత్రంతో ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే ఇసుకను తరలించాలన్నారు. రాత్రి వేళల్లో ఎవరైనా ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి ఇసుకను తరలిస్తే, అట్టివారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

దొరకని దొరవారిసత్రం ఉపాధిహామీ పనుల అవినీతి బాగోతం

దొరవారిసత్రం, మనం న్యూస్, డిసెంబర్ 31ః మండలంలోని తెలియని అవినీతి అంటే టక్కుమని గుర్తుకొచ్చేది మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామ పథకం. పేర్లు చాలా పొడవుగా వున్నా, అవినీతి ఇంకా పొడవుగా వుంది. మండలంలో 22 గ్రామ పంచాయతీలు వున్నాయి. చిన్న చిన్న గ్రామాలలో పనులు 80 వున్నాయి. కూలీలకు జ్ఞాపకార్ధం 11,501 వున్నాయి. కూలీల సంఖ్య 15,895 మందిగా పని కల్పించి వున్నారు. ఇప్పటివరకు పూర్తయిన పనులు 421. గత ఆర్థిక సంవ త్సరానికి ఖర్చు చేసిన నిధులు రూ.6,11,80,000లు. ఇది ఇలావుంటే 2011వ సంవత్సరం నుంచి నేటి వరకు చనిపోయినవారి పేరున కూడా జాబ్‌కార్డులు సృష్టించి రూ.30 లక్షల వరకు నిధులు స్వాహా అయ్యాయనడం అతిశయోక్తి కాదు. కల్లూరు, పూలతోట మిట్ట, సూరపు అగ్రహారం, కారికాడు, ఉచ్చూరు, తుంగమడుగు, నెలబల్లి, తనియాలి, శ్రీధరమల్లి గ్రామాలలో ఈ అవినీతి రాకెట్ దారుణంగా జరిగిపోయింది. అధికంగా పోస్టాఫీసుల ద్వారా కూలీలకు డబ్బులు ఇచ్చే సమయంలో ఈ అవినీతి దారుణంగా జరిగిపోయింది.

సామాజిక తనిఖీలవారికి కూడా మామూలు

సాధారణంగా ఒక అవినీతిపై తనిఖీలు నిందితులకు తెలియకుండా అధికారులు వస్తారు. ఇక్కడ విరుద్ధంగా వుంటే గ్రామీణ ఉపాధి పథకంలో పలానావారు తనిఖీల చేస్తారని ఎండిఓ కార్యాలయానికి వర్తమానం వస్తుంది. ఇంకేముంది.. ఫీల్డ్ అసిస్టెంట్ గ్రామాలకు వచ్చి కూలీలకు శిక్షణ ఇస్తారు. తనిఖీకి వచ్చేవారిని ఇలా మేనేజ్ చేయండని భరోసా ఇస్తారు. ఆపై మిగతా తతంగం తాము చూసుకుంటామని భరోసా ఇస్తారు. దీంతో ఎన్ని తనిఖీలు జరిగినా, ఇంతవరకు ఒకరిపైన కూడా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలలు ఎలా వున్నా ఫీల్డ్ అసిస్టెంట్‌లు మాత్రం బాగా ఆర్థికంగా పెరిగారు. దీంతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదు.

మండలంలో రాజకీయ వేడి

- పోటీలు పడుతున్న తెలుగు తమ్ముళ్ళు
- చేజారిపోకుండా వైసీపీ తంటాలు

చెన్నూరు డిసెంబర్ 30 మనం న్యూస్ :మండల రాజకీయం వేడిపుట్టిస్తోంది. అందరిలో ఆసక్తిని నింపుతుంది. తెలుగు తమ్ముళ్ళు గ్రూపులుగా విడిపోయారు. ఆదిపత్యం మాది, కాదు మాదీ అంటూ చెప్పుకొస్తున్నారు. దీంతో అందరి దృష్టి మండల రాజకీయంపై పడింది. ఏమి జరుగుతుందో ఏమో అంటూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న ఈ తరుణంలో నియోజకవర్గంలోనే చెన్నూరు రాజకీయం అందరిలో ఆసక్తిని రేకెత్తిస్తోంది. జిల్లాలో చెన్నూరు మండలం, తెలుగు దేశం పార్టీకి కంచుకోట అని చెప్పడంలో ఏ మాత్రం సందేహం లేదు. 2004, 2009 ఎన్నికల సమయంలో కూడా మండలంలో తెలుగు దేశం పార్టీ తన పట్టు నిలుపుకుంది. కాగా ఇప్పుడు తెలుగు దేశం పార్టీలోనే చిన్నపాటి ముసలం పుట్టింది. తెలుగు తమ్ముళ్ళు వర్గాలుగా విడిపోయి గ్రూపులు కడుతున్నారు. ఒకరు మాజీ ఎమ్మెల్సీ వర్గంగా, మరొకరు మాజీ ఎమ్మెల్యే వర్గంగా విడిపోయారు. పార్టీ ఒకటే అయినా తమ మాటకు విలువ ఉన్న చోట, తమను గౌరవించే చోట ఉండాలనుకుంటూ మండల నేతలు వర్గీయులుగా విడిపోయారు. కాగా ఈ వర్గాల్లోకి తమ పార్టీ వర్గీయులు ఎక్కడ పోతారోనని వైసీపీ నేతలు అందరికీ ఫోన్ చేసుకుంటూ వెళ్లవద్దని చెప్పుకుంటున్నారు. దీంతో మండల వ్యాప్తంగా ఏ పంచాయితీలో చూసినా, ఎక్కడ చూసినా ఇదే చర్చ జరుగుతూ ఉంది. 2014 ఎన్నికల తరువాత మండలంలోని తెలుగు దేశం పార్టీలో క్రమేపీ లుకలుకలు మొదలయ్యాయి. కలిసి కట్టుగా పనిచేసిన తెలుగు తమ్ముళ్ళు బయటికి అనకపోయినా మాటల తూటాలు పేలుస్తున్నారు. తమ గుంపులను, తమ వర్గాన్ని చెదిరిపోనివ్వకుండా ఎవరి ప్రయత్నాలు వారు బలంగా చేస్తున్నారు. దీంతో పై స్థాయి నేతలు సైతం ఎవరు నా వారో, ఎవరు పక్కవారో తెలుసుకోలేక తలలు పట్టుకుంటున్నారు. అందరూ ఒకే పార్టీ తెలుగు దేశం వారే. ఈ సమస్య ఎక్కడ మొదలైందంటూ పార్టీలోని సీనియర్ నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా నేడు మాజీ ఎమ్మెల్యే కమలాపురం మండల కేంద్రంలో ఇస్తున్న విందుకు మండల వ్యాప్తంగా తెలుగు తమ్ముళ్ళు భారీ సంఖ్యలో తరలి వెళ్తున్న విషయమై గత 10 రోజులుగా అందరి నోట ఇదే చర్చ జరుగుతుంది. పైగా 2 రోజుల క్రితం ఆ మాజీ ఎమ్మెల్యే 2019లో తెలుగు దేశం పార్టీ టికెట్ ఇస్తే పోటీకి సిద్ధమని, పార్టీకి పూర్వ వైభవం తెస్తానని చెప్పడం కూడా చర్చగా మారింది. కాగా అదే డిన్నర్‌కు 2009 ఆ మాజీ ఎమ్మెల్యే గెలుపుకోసం పనిచేసి ప్రస్తుతం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ఉన్న వారు కూడా ఎక్కువ సంఖ్యలోనే వెళ్లనున్న విషయం తెలియడంతో వైసీపీ వర్గీయుల్లో ఆందోళన మొదలైంది. ఇప్పటికే నియోజకవర్గ నేతలు తన వర్గీయులు పట్టుజారిపోకుండా ప్రయత్నాలు చేస్తున్నారు. అలాగే ఫోన్‌ల ద్వారా బుజ్జగింపులు కూడా చేస్తున్నారు. ఇప్పటి వరకూ మండలంలో వైసీపీ టిడిపి వర్గాలే ఉండగా మూడో వర్గంగా టిడిపిలోనే తయారు కావడం ఆ వర్గానికి ప్రస్తుత వైసీపీ వర్గీయులు కూడా తోడవ్వడంతో మూడో వర్గం కూడా బలాన్ని పెంచుకుని రాబోయే ఎన్నికల్లో పోటీకి ముందుండేలా మారుతుంది. మండలంలో ఇకపై మూడువర్గాలు రాజకీయాన్ని నడిపించే స్థితికి వచ్చాయి.

6న పెన్షనర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం

కడప, డిసెంబర్ 31 మనం న్యూస్ : నూతన సంవత్సరం సందర్భంగా జనవరి 6వ తేదీన శనివారం ఉదయం నుండి సాయంత్రం వరకు పెన్షనర్లకు తమ కార్యాయలంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి తెలిపారు. సుశీల నేత్రాలయ మెటర్నిటీ హాస్పిటల్ కర్నూలు వారిచే వారి వైద్యులు ఈ శిబిరంలో పాల్గొంటారన్నారు. విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగులు, వారి కుటుంబసభ్యులు తమ హెల్త్ కార్డు తప్పక తీసుకుని పాత కలెక్టరేట్ ఎదురుగా ఉన్న పెన్షనర్ల కార్యాలయంలో సంప్రదించాలన్నారు. వివరాలకు 9490032502 అనే నెంబరును సంప్రదించాలన్నారు.

కారు ఢీకొని వ్యక్తి మృతి

చెన్నూరు డిసెంబర్ 30 మనం న్యూస్ : జాతీయ రహదారిపై శేషయ్యగారిపల్లె వద్ద రోడ్డు దాటుతున్న వ్యక్తిని కారు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఎస్సై రవి కుమార్ తెలిపిన వివరాల మేరకు మండలంలోని శేషయ్యగారిపల్లెకు చెందిన తాడిగొట్ల నారాయణ (70) తమలపాకు తోటలోకి కూలీ పనికి వెళ్లేవాడు. ఆదివారం తెల్లవారుజామున పనికి వెళ్లేందుకు రోడ్డుపైకి వచ్చిన ఆయనను మైదుకూరుకు వైపునకు వెళ్లే మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన కారు ఢీకొంది. దీంతో నారాయణ ఆ సంఘటనా స్థలంలోనే మృతి చెందాడు. జాతీయ రహదారిలో శేషయ్యగారిపల్లె ప్రాంతంలో వేసిన వీధి దీపాలు వెలగకపోవడంతో ప్రమాదం జరిగిందని, దీపాలు వెలిగి ఉంటే ప్రమాదం జరిగి ఉండేది కాదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

కనీస వేతనం పెంపులో నిర్లక్ష్యం తగదు

యర్రగుంట్ల డిసెంబర్ 30 మనం న్యూస్ : కాంట్రాక్టు కార్మికుల కనీస వేతనం పెంపు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యవ వైఖరి అవలంభించడం తగదని హెచ్‌యంఎస్ జిల్లా అధ్యక్షులు వి.సుబ్బిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక నేతాజీ పాఠశాల ఆవరణంలో ఆదివారం కాంట్రాక్టు కార్మికుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సుబ్బిరెడ్డి మాట్లాడుతూ కార్మికుల కనీస వేతనాల జీవో నెంబరు 11 కాలపరిమితి 5 సంవత్సరాలు గడచి 9 నెలలు అవుతున్నా రాష్ట్ర ప్రభుత్వం జీవోను సవరించి కొత్త జీవో విడుదల చేయకపోవడం దారుణమన్నారు. జీవోను సవరించడంలో 9 నెలలు ఆలస్యం అవ్వడం వల్ల ప్రతి కార్మికుడు ఇప్పటికే రూ.15 వేల నుంచి రూ.20 వేల వరకు నష్టపోవడం జరిగిందన్నారు. వేతనాలు పెంపుదలలో యాజమాన్యాలకు అనుకూలంగా ప్రభుత్వ వైఖరి ఉందన్నారు. కార్మికుల కనీస వేతనాల పెంపుదల మీద అనేక సార్లు కార్మిక శాఖా మంత్రి పితాని సత్యానారాయణ, కార్మిక కమీషనర్‌ను కూడా కలిసి విన్నవించినప్పటికీ స్పందన లేదన్నారు. యర్రగుంట్ల ఐసీఎల్ యూనియన్ నాయకులు యంవి సుబ్బారెడ్డి, రాంబాబు, కనకరాజు, రంగయ్య మాట్లాడుతూ రెండు దఫాలు కార్మిక శాఖ కార్యాలయం ఎదుట ధర్నాలు నిర్వహించినా ఫలితం లేదన్నారు. కార్మిక నాయకుడు గంగిరెడ్డి, శంకర్, నరసింహులు, సుబ్బయ్య, యంవి రమణ, సిద్ధేశ్వర్ రెడ్డి, రమసుబ్బారెడ్డి, ప్రతాప్ రెడ్డి, మురళీకృష్ణ, విశ్వనాథ రెడ్డి, కేవీ కృష్ణారెడ్డి, పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 7న గౌడ సంఘం వివాహ పరిచయ వేదిక

జిల్లా అధ్యక్షులు కె.రామనరసింహులు



కడప, డిసెంబర్ 31 మనం బ్యూరో న్యూస్ : జనవరి 7వ తేదీన కడప నగరంలోని మద్రాసు రోడ్డులో వున్న రాజరాజేశ్వరి కళ్యాణ మండపంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో వివాహ పరిచయ వేదిక నిర్వహిస్తున్నట్లు ఆ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు కె.రామనరసింహులు గౌడ్ ఆదివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 7వ తేదీన వివాహ పరిచయ వేదికతో పాటుగా మా సంఘం ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్నామని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మచిలీపట్నం ఎంపీ, రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షులు కొనకల్ల నారాయణ, కల్లుగీత కార్మికుల ఆర్థిక సహకార సంస్థ ఛైర్మెన్ తాతా జయప్రకాష్ నారాయణ హాజరవుతున్నారన్నారు. ఆ రోజున జరిగే ఈ కార్యక్రమానికి జిల్లాలోని గౌడ సంఘం ప్రజలందరూ తరలి వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం జిల్లా కార్యదర్శి ఆదినారాయణ గౌడ్, ఉపాధ్యక్షులు రవిశంకర్ గౌడ్, జాయింట్ సెక్రటరీ జి.శ్రీనివాసులు, యూత్ సెక్రటరీ కె.జగదీష్‌గౌడ్, ఆర్.మునిరత్నం, బీసీ వెంకట సుబ్బయ్య, డి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రాజన్న రాజ్యమే జనాలకు శ్రీరామరక్ష

మదనపల్లె,డిసెంబర 31, మనం న్యూస్ః జగన్ ప్రజాసంకల్ప యాత్రకు తంబళ్లపల్లె జనాలు జేజేలు పలికారు. అడుగడునా జన నీరాజనం ఉవ్వెత్తున ఎగిసిపడింది.ఉదయం 8 గంటలకు నియోజకవర్గంలోని ఎర్రసానివారి పల్లె నుం చి జగన్ పాదయాత్ర ఆరంభమైంది.కానీ ప్రాత:కాలం నుంచే జనాలు జగన్ ను చూసేందుకు రోడ్ల పొడవునా చలిమంటలు వేసుకొని కాచు క్కూర్చోవడం పలువురిని ఆశ్చర్యచకితులను చేసింది. ముసలి ముతకా మహి ళలు పిల్లా జల్లా ... ఇలా సమాజంలోని అన్ని వర్గాల జనాలు ... జగన్ దారి లో కనబడినవెంటనే జగన్ జిందాబాద్ అంటూ దిక్కులు పిక్కటిలోట్టు హర్ష ద్వానాలు మిన్నుముట్టాయి.. జగన్ పాదయాత్ర బృందం ఎద్దులవారి పల్లెకు చేరుకునేప్పటికి రోడ్డుకు ఇరువైపుల వున్న జనాలను అదుపుచేసేకి అటు నాయకులకు .. ఇటు భద్రతా సిబ్బందికి తలకు మించిన భారం అయి పోయింది. జగన్ తో కరచాలనం చేయాలనుకొని పలువురు యువకులు రోడ్డు చివర్లనుంచి ముందుకు దూసుకురావడం తో ఒక దశలో తోపులాట జరిగింది. కానీ నాయకలు , భద్రతా సిబ్బంది చొరవ తో ఎలాంటి ఉవద్రవం జరగలేదు. కన్నెమడుగు లో కొంతమంది డ్వాక్రా మహిళా గ్రూపులకు సంబందించిన వారు... చందబ్రాబు ఎన్నికలపుడు డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తానని మాట తప్పాడని జగన్ కు ఫిర్యాదు చేశారు. తాము బాబు మాటలు నమ్మి మోస పోయామని వాపోయినపుడు జగన్ చిరునవ్వుతోసముదాయించేకి ప్రయత్నిం చారు. రాబోయోది రాజన్న రాజ్యం అని .... ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగు తోందన్నారు. సాలెమ్మ అనే వృద్ధురాలు తనకు గతం లో పింఛను వచ్చేదని ... కొన్ని దినాలు బెంగళూరు లోని తన కొడుకు డగ్గర వెళ్లేసరికి తను చనిపోయానని అధికారులు తన పింఛను రద్దు చేశారాని వాపోయింది. తన పింఛను పునరుద్ధరించమని తను ఎన్నిమార్లు ఎంపీడీఓ కార్యాలయానికి తిరి గినా .. పట్టించుకునే వారే కరవయ్యారని ఆవేదన వ్యక్తం చేసింది. తనకు వృద్ధ్యాప్య పింఛను ఇప్పించాల్సిందిగా సాలెమ్మ జగన్ చేతులు పట్టుకోవడం తో జగన్ చలించిపోయారు. రాష్ట్ర పార్టీ కార్యదర్శి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి రాంజంపేట ఎంపీ మిథున్ రెడ్డి ల ఆధ్వర్యం లో పాదయాత్ర పొడవునా పలు చోట్ల రైతులు పార్టీ సానుభూతిపరులు ఏర్పాటు చేసిన జనహృదయనేత వైఎస్ ఆర్ విగ్రహాలను జగన్ ఆవిష్కరించారు. వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ.... ఆడిన మాట తప్పని నాయకుడు వైఎస్ఆర్ అని గుర్తు చేశారు... జనం కోసం చివరి క్షణం వరకూ పనిచేస్తూ తుదిశ్వాస విడిచిన మహానేత వైఎస్ఆర్ అని జగన్ అన్నపుడు ప్రజలు పెద ఎత్తున హర్షధ్వానాలు చేశారు. దివంగత నేత రాజశేఖర్ రెడ్డి అడుగుజాడే తన కు వెలుగునీడ అన్నారు. రాష్ట్రం లో పెండింగ్ ఇరిగేషన్ ప్రాజెక్టులన్నింటీని పూర్తి చేస్తామన్నారు ... లక్షలాది ఎకరాల భూమిని సాగులోకి తెచ్చే జలయజ్ఞం ఇప్పటి పాలకుల హయాంలో నీరుగారిపోవడం దారుణమన్నారు. వ్యవసాయం దండగ కాదు .. పండగ అని చేసి చూపిస్తామన్నారు. పాలకప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమయ్యిందని దుయ్యబట్టారు. ఎన్నికలపుడు ప్రజలకు ఇచ్చిన హామిలన్నింటిని చంద్రబాబు తుంగలో తొక్కారని విమర్శించారు. బాబు వస్తే జాబు వస్తోందని ఊదరగొట్టారిని చెబుతూ చంద్రబాబు గద్దెనెక్కిన తర్వాత ఉన్న జాబులు ఊడగొట్టారన్నారు. ప్రతి రంగం లో ప్రైవేటీకరణను ప్రోత్స హిస్తూ దేశీవాలీ పరిశ్రమలను బాబు నీరుగారుస్తున్నారన్నారు. కార్యక్రమం లో పెద్ద ఎత్తున ప్రజలు మహిళలు రైతులు గ్రామీణ యువకులు పాల్గొన్నారు.



ప్రజాసంకల్పయాత్ర లో జగన్ తో రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి షమీం అస్లాం

జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

- కలెక్టర్ ఆర్.ముత్యాలరాజు

నెల్లూరు (కలెక్టరేట్), మనం న్యూస్, డిసెంబర్ 31ః జిల్లా కలెక్టర్ ఆర్.ముత్యాలరాజు జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో 2017లో వివిధ పథకాల కింద చేపట్టిన అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం అమూల్యమెందని, అందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నూతన సంవత్సరంలో మరింత వేగంగా అభివృద్ధి ఫలాలు ప్రజలకు చెందాలని ఆశిసున్నట్లు తెలిపారు. తనను కలిసేందుకు వచ్చే సందర్శకులు పుష్ప గుచ్ఛాలు, పూలమాలలు, పూలు , పండ్లు తీసుకుని రాకూడదని ఆయన ఆ ప్రకటనలో కోరారు.

2018 క్యాలెండర్ ఆవిష్కరించిన కడప డిఎస్పీ



కడప కార్పొరేషన్ డిసెంబర్ 30 మనం న్యూస్ : నగరంలోని జనవికాస్ సేవా సమితి స్వచ్ఛంద సంస్థ 2018 క్యాలెండర్‌ను కడప డిఎస్పీ మాసూం బాషా ఆదివారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా 2018 క్యాలెండర్‌ను ప్రతి ఒక్కరూ ముద్రిసారన్నారు. కానీ జనవికాస్ సేవా సమితి వారు ముద్రించిన క్యాలెండర్‌లో ట్రాఫిక్‌పై అవగాహన, ర్యాగింగ్‌పై అవగాహనలపై, శిక్షలు, ఎల్‌హెచ్ యంఎస్ దొంగతనాల నిరోధక యాప్‌పై అవగాహన, సేవ్ గర్ల్స్ చైల్డ్ అంశం, ఉన్నత అధికారుల నెంబర్లను ఈ క్యాలెండర్‌లో ముద్రిం చడం చాలా గొప్ప విషయమన్నారు. ఈ క్యాలెండర్‌లో ప్రజలకు అవగాహన కల్పించడం వంటిది అన్నారు. అలాగే ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, ఎమర్జెన్సీ ఉన్నప్పుడు ఎవరిని సంప్రదించాలనే అంశంపై క్లుప్తంగా ఉందన్నారు. జనవికాస్ సేవా సమితి అధ్యక్షులు యస్‌యండి తాహీర్‌ని అభినందించారు. ఈ కార్యక్రమంలో యంఎస్ అకాడమీ ఛైర్మెన్ ఆలీబాషా, మస్తాన్ బాషా, సమితి ప్రతినిథులు ఆవాజ్, సికిందర్, ఆలీ, సద్ధాంహుస్సేన్, కవిమిత్ర, గౌస్‌ఖాన్, రాజశేఖర్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు. నోట్ః ఫోటో నెం. 17

కెవ్వు.. కేక్

పొదలకూరు, మనం న్యూస్, డిసెంబర్ 31ఃపట్టణంలో కేక్‌ల సందడి ప్రారంభమైంది. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పంచాయతీ బస్టాండ్‌లో న్యూ మంజుల స్వీట్ దుకాణాల్లో కేక్‌ల విక్రయానికి సిద్ధం చేశారు. డిజైన్లతో కూడిన కేక్‌లు ప్రజలను ఆకర్షించేలా రూపొందుకొన్నాయి. అలాగే పంచాయతీ బస్టాండ్ కూడలిలో ఈ ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేసేందునకు బేకరీ నిర్వాహకులు సిద్ధమవుతున్నారు.

తిరుపతిలో ఘనంగా డ్యాన్స్ ఫెస్టివల్

తిరుపతి కల్చరల్, డిసెంబర్ 31, మనంన్యూస్ః ఎపి యూడియర్ ఆధ్వర్యాన డ్యాన్స్ ఫెస్టివల్ స్థానిక జీవకోనలోని విశ్వనాథ టాలెంట్ హైస్కూల్లో ఆదివారం సాయంత్రం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తిరుపతి ఎమ్మెల్యే ఎం. సుగుణ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ప్రత్యేక ఆహ్వానితులుగా టిటిడి జెఈవో కోలా భాస్కర్, స్పెషల్ ఆఫీసర్ ముక్తేశ్వరరావు, ఎస్వీ మ్యూజిక్ మరియు డ్యాన్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ వైవిఎస్ పద్మావతి డాక్టర్ దేవేంద్ర పిళ్ళై, ఎస్వీ వీసీ ప్రొఫెసర్ ఆవుల దామోదరం , తుడా ఛైర్మన్ నరసింహయాదవ్ వంటి ప్రముఖులు పాల్గొన్నారు.

పట్టణ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

- నగర పంచాయతీ చైర్‌పర్సన్ మైలారి శోభారాణి

నాయుడుపేట, మనం న్యూస్, డిసెంబర్ 31ః

నాయుడుపేట పట్టణ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలను నగర పంచాయతీ చైర్‌పర్సన్ మైలారి శోభా రాణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గడచిన సంవత్సరంలో నగర పంచాయతీ అభివృద్ధికి పాలక వర్గం ఎంతగానో సహకరించిందని ఆమె అన్నారు. 2018 నూతన సంవత్సరంలో నగర పంచాయతీలో జరుగుతున్న అభివృద్ధి పనులు పెండింగ్‌లో వున్నవాటిని ఈ సంవత్స రంలో పూర్తిచేసి పట్టణాన్ని సుందరీకరణగా తీర్చి దిద్దాలనేదే తమ లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. ఈ సంవత్సరంలో పట్టణ ప్రజలు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు ఆమె తెలిపారు.